


## క్రస్ట్ గేట్లను తాకిన నాగార్జున సాగర్ నీటిమట్టం

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 11**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లకు తాకినా సాగర్ నీటిమాట్టం ఎగువ శ్రీశైలం జలాశయం నుంచి వరద పోటెత్తడంతో శుక్రవారం మధ్యాహ్ననికి సాగర్ నీటిమట్టం 546 అడుగులతో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను తాకింది. ఈ ఏడాది జులై నెలలో కృష్ణమ్మ ముందుగా జలాశయానికి వరద ప్రారంభమైంది.

వరద ప్రవాహం ఇలాగే కొనసాగితే వారం రోజుల్లో నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకుంటుంది.


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 12, జూలై 2025 16 పేజీలు




2 లో..

### కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి..

# కట్టుబడి ఉంది

ఈనెల 14న జరిగే సీఎం సభను విజయవంతం చేయాలి

మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్

**తిరుమలగిరి జూలై 11 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఈనెల 14న జరిగే సీఎం సభను విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం నాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజకవ్వర్గలోని తిరుమలగిరిలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 14 న సి ఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడానికి సభ పెట్టడం ఇదొక చారిత్రాత్మక కార్యక్రమం అని పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, మంత్రి వర్గం లో అన్ని వర్గాలకు అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించ్చిని అందులో భాగంగానే అడ్లూరి లక్ష్మణ్ కు మంత్రి పదవి ఇచ్చిందని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్ని సంక్షేమ శాఖ నిధులు లక్ష్మణ్ వద్దనే ఉన్నాయని చెప్పారు. ఆయన ఇప్పుడు మన ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మంత్రిగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. మన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి యువజన నాయకులుగా



2వ పేజీలో..

## ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలి

**తుర్కపల్లి ,జూలై 11 ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకుంటే లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలన్నారు. స్లాబ్ దశ పూర్తయిన వారికి మిగిలి ఉన్న పనులు కూడా పూర్తి చేసుకుంటే వెంటనే డబ్బులు పడతాయని తదుపరి త్వరగా గృహప్రవేశం చేసుకోవచ్చున్నారు. గ్రామంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా సరఫరా చేయాలని తాసిల్దారును

### రేషన్ కార్డుల పంపిణీకి..

# సర్వం సిద్ధం



అర్హులందరికీ రేషన్ కార్డులు

కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

ఈనెల 14న ముఖ్యమంత్రి చేతుల మీదుగా కార్డుల పంపిణీ

పేదల ఆకలి తీర్చేందుకు కార్డుల పంపిణీ

**జిల్లాలో 24 వేల కొత్త రేషన్ కార్డులు**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ఈనెల 14న సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ప్రారంభం కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల వరకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడమ సూర్యాపేట జిల్లాకి దక్కుతుంది. సన్న బియ్యం మార్చి 30న హుజూర్నగర్ లో పంపిణీ చేసిన ఘనత కూడా జిల్లాకే దక్కింది. కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత కూడా మరోసారి జిల్లాకు దక్కుతుంది. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం పేర్కొంది.

2 లో..

# రేషన్ కార్డుల పంపిణీకి సర్వం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

పేదల ఆకలి తీర్చేందుకు అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. దశాబ్దకాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రయోజనం కలగనుంది. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారందరికీ దశలవారీగా రేషన్ కార్డులను ఇవ్వనున్నారు. సూర్యాపేట జిల్లాలో కొత్తగా 24,082 మందికి కొత్త రేషన్ కార్డులు రానున్నాయి. అర్హులందరిని నీ గుర్తించి కార్డులు పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 23 మండలాలలో ఇప్పటివరకు 3,26,057 రేషన్ కార్డులు ఉన్నాయి. కొత్త రేషన్ కార్డుల కోసం 32,641 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్డు లలో టుమారో 94,871 యూనిట్లు ఉన్నాయి. ఈనెల 14 న తిరుమలగిరిలో ముఖ్యమంత్రి కొత్తగా వచ్చిన కార్డులను చేస్తుండగా జిల్లాలో 24,082 మందికి కొత్త కార్డులు వచ్చి ప్రయోజనం కలుగుతుంది. కొంతకాలంగా ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్న వారంతా పథకాలను పొందే అవకాశం కలుగుతుంది. తుంగతుర్తి మండలంలో 1271, తిరుమలగిరి మండలం లో 498, సూర్యాపేట మండలంలో 3386, పెన్పాడు మండలంలో 1003, పాలకవీడు మండలంలో 595 మందికి కొత్తగా రేషన్ కార్డులు రానున్నాయి. నూతనకల్ మండలంలో 900 మందికి, నేరేడుచర్ల మండలం లో 1159, నాగారంమండలంలో 439, నడిగూడెం మండలంలో 352, మునగాల మండలంలో 738, మోతె మండలంలో 308, మేళ్లచెరువు మండలంలో 984, మఠంపల్లి మండలంలో 813, మద్దిరాల మండలంలో 655, కోదాడ మండలంలో 1101, జాజిరెడ్డిగూడెం మండ లంలో 577, హుజూర్నగర్ మండలంలో 1900, గరిడేపల్లి మండలంలో 2308, చెవ్వెంల మండలంలో 1339, చింతలపాలెం మండలంలో 929, చిలుకూరు మండలంలో 1147, ఆత్మకూరు మండలంలో 881, అనంతగిరి మండలంలో 799 మందికి కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు అధికారులు కార్డుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నారు. కార్డులను పంపిణీకి సిద్ధం చేస్తున్నారు. కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, ఈనెల 14న తిరుమలగిరిలో జరిగే సభలో కార్డుల పంపిణీ ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరుగుతున్నందున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్‌రెడ్డి శుక్రవారం తిరుమలగిరిలో జరిగిన సన్నాహక సమావేశంలో స్పష్టం చేశారు. ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను విచారించి అర్హులందరికీ అందజేయాలని ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తును కూడా పెండింగ్లో ఉంచకుండా పూర్తి స్థాయి విచారణ జరిపి అర్హులందరికీ అందేలా చూడాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. ఈనెల 14 న తిరుమలగిరిలో జరిగే సీఎం సభ ఏర్పాట్లను ఒకవైపు మంత్రులు, మరోవైపు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, తదితరులు సభ విజయవంతంపై దృష్టి సారించారు. పెద్ద ఎత్తున జనాన్ని తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, జనగాం, ఖమ్మం తదితర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున జనాన్ని తరలించనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు కృషి చేస్తున్నారు.దశాబ్ద కాలంగా పేదలు రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలకు దూరమై నష్టపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నే ప్రభుత్వము చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా చేపట్టింది.



# ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆదేశించారు. గ్రామంలో మేస్త్రీలు లబ్ధిదారుల నుండి ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేయకుండా కమిటీ నిర్ణయించిన రేటు తీసుకొని ఇంటి నిర్మాణ పనులు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ ఇండ్ల ఏఈలు రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి ఎప్పటికప్పుడు వెంటనే ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి సందీప్ రెడ్డి, మధు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది

**(మొదటి పేజీ తరువాయి..)**

పార్లమెంటులో సమస్యల పైన పోరాడుతున్నారని చెప్పారు.ఎమ్మెల్యే మందుల సామేలు గురించి నాకంటే మీకే బాగా తెలుసని తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తన జీవితాన్నిప్రజలకోసమే పనిచేస్తున్నారని చెప్పారు. శంకర్ నాయక్ ను ఎమ్మెల్సీ చేయమని ఎవరు అడగలేదు కాంగ్రెస్ పార్టీ చేస్నిదన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని తాటిపాముల గ్రామంలో పుట్టి పెరిగిన, నేను ప్రజాప్రతినిధిగా కోదాడ హుజూర్నగర్ లోని ఉన్నటున్నానని,తుంగతుర్తిలో రెండు గ్రూపులు ఉన్నాయని నేను వచ్చి మరో గ్రూపు కట్టడం బాగుండదని రావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఇంత అభివృద్ధి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏనాడు జరగలేదని, బిఆర్ఎస్ పార్టీ ఉన్న పదేళ్లలో ఏనాడు జరగలేదని, ఈనాడు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎన్నికలల్లో 42 శాతం చేయాలని ఇచ్చిన మాట నిలబెట్టుకొని క్యాబినెట్లో తీర్మానం చేసి లోకల్ బాడీ ఎలక్షన్స్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ తో ఎలక్షన్స్ జరుగుతాయని చెప్పారు. బీసీల కులగనన స్వాతంత్రం తరువాత ఇప్పుడు జరిగిందని, బీసీ కులగనన రాష్ట్రంలో మొదటిసారి బీసీ కుల గణన చేయడమే కాకుండా, బీసీలకు వెనుకబడిన తరగతులకు 42!! రిజర్వేషన్ ఏర్పాటు చేసే చట్టం తీసుకొచ్చి క్యాబినెట్ లో తీర్మానం చేశామని, దానికి నేనే చైర్మన్ గా ఉండి ఆర్డినెన్స్ చేశామని, ఆయన చెప్పారు స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం రిజర్వేషన్ తోనే ముందుకు వెళ్లమన్నారు. బీసీల కులగల 100 సంవత్సరాల తర్వాత చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం గాని ఆయన చెప్పారు 1,4, 0000 ఎనిమినేటర్లతో కులగనన చేయించామని ఆయన అన్నారు గతంలో బ్రిటిష్ వాళ్ళు చేసిన కులగలనే తప్ప మిగతా వాళ్ళు ఎవరూ చేయలేదని తమ ప్రభుత్వమే ఈ కులగలను చేసిందని చెప్పారు మందితోఎస్సీ కేటగిరి కొన్ని దశాబ్దాల పాటు వర్గీకరణ చేయలేదని, తానే చైర్మన్ గా ఉండి క్యాబినెట్ ద్వారా ఎస్సీ వర్గీకరణ జరిగిందని చెప్పారు. సన్న బియ్యం కార్యక్రమం హుజూర్నగర్ లో మొదలుపెట్టి రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం తుంగతుర్తి నుండి మొదలు పెడుతున్నామని తెలిపారు. తాను సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా ఉన్న, ఈసారి మంత్రిగా ఉన్న నాకు ఎక్కువ సంతోషం సంతృప్తి ఇచ్చిన విషయం జనానికి అందరికీ సన్నబియ్యం ఇవ్వడం అర్హులైన వాళ్లందరికీ కూడా రేషన్ కార్డులు ఇవ్వడం ఇంతకంటే గొప్ప కార్యక్రమం ఏముంటుందని చెప్పారు. గతంలో జనాభా సుమారు 84 శాతం జనానికి అన్నం పెట్టే కార్యక్రమం, మంత్రివర్గంలో తీసుకొని అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్నానని చెప్పారు. జనాభాలో అర్హత ఉన్న అందరికీ రేషన్ కార్డులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఉన్న అందరికీ ఆరు కిలోల సన్నబియ్యం ఇస్తామన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఒక చరిత్ర సృష్టిస్తాం మన ప్రియతమ నాయకురాలు సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ ఆక్ట్ తీసుకువచ్చింది వారి కల నెరవేరే విధంగా జనాభాలో అందరికీ కడుపునిండా తిండి పెట్టడానికి వంట చేసుకొని తినడానికి సన్నబియ్యం ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. దొడ్డిబియ్యం తినే రేషన్ ఇచ్చిన లబ్ధిదారులు తినకపోయేదని, మిల్లర్లు రీసైక్లింగ్ తినకపోయే కోళ్ల ఫారాలకు అమ్ముకోవడం బీర్ల కంపెనీలకు అమ్ముకోవడము జరిగిందని, మెజారిటీ ప్రజలు తినకపోయేదని చెప్పారు. దొడ్డు బియ్యం 40 రూపాయలకు కొని ఉచితంగా ఇచ్చేదని, ఉపయోగంలోకి రాలే కానీ సన్న వడ్లకు 500 బోనస్ చెప్పి రైతును సన్నవడ్లు పండించే విధంగా ప్రోత్సహించి మిల్లర్లను మిల్లింగ్ చేయమని ప్రోత్సహించి సన్న బియ్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా అర్హత ఉన్న ప్రతి పౌరునికి తెలంగాణ ప్రతి బిడ్డకు ఇస్తున్నామన్నారు. సన్న బియ్యం ఇవ్వడమే అర్హత ఉన్న వాళ్ళందరికీ కూడా రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. అంచనాల మేరకు ఐదు లక్షల రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని, ఉన్న రేషన్ కార్డుల్లో కూడా అదనపు సభ్యులను చేర్చుకుంటామన్నారు. రాష్ట్రంలో మూడు కోట్ల పదిలక్షల మందికి సన్న బియ్యం ఆరు కిలోలు అందేవిధంగా చూస్తున్నామని, రైతును కూడా గమనించాలని గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొన్న వానకాలం పంట గాని ఈ యాసంగి పంటలో గాని ప్రతిపక్షాలు ఎన్ని ఏడ్పులు ఏడ్చిన రికార్డు స్థాయి పంట 281 లక్షల మెట్రిక్ టన్నుల పంట పదేళ్ల బిఆర్ఎస్ పాలంలో పండలే భారత దేశంలో తెలంగాణ రాష్ట్రం 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించారని తెలిపారు. దేశంలో తెలంగాణ పాడి పండించడంలో నెంబర్ వన్ గా ఉందని ఈ యాసంగి పంటలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు.చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు.తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు చేతులెత్తి మొక్కుతున్నానని, రాష్ట్రంలో అర్హత ఉండే వాళ్లందరికీ కూడా రేషన్ కార్డులు 14 న మీ దగ్గర నుంచి పంచబడతాయని,తుంగతుర్తి నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు సానుభూతిపరులు అందరు 14వ తారీఖున ముఖ్యమంత్రి ఇచ్చే రేషన్ కార్డుల పంపిణీకి రావాలని, ఇక్కడికి రాని వాళ్ళు ఇంట్లో ఎవరున్నా, గ్రౌండ్ బయట ఎవరన్నా కాంగ్రెస్ పార్టీ వాళ్ళుకాదని భావించాల్సి వస్తుందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ప్రత్యేకంగా మందుల సామేలు ప్రతిరోజు తన వెంట పడుతుంటాడుతూ రోడ్లు, నీళ్లు, స్కూలు, కాలేజీలు కోరుతారని, అందరి పక్షాన తుంగతుర్తి ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్నారని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గాన్నీ గతంలో ఎన్నడూ లేని విధంగా మూడున్నర సంవత్సరాలలో తుంగతుర్తిని డెవలప్ చేస్తామన్నారు. తాటిపాముల తిరుమలగిరి మండలమే కాదు యావత్ తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. మొత్తం 95 లక్షల కుటుంబాలకి ఈ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సభాధ్యక్షులుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ . తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ నెంబర్ సంకేపల్లి సుధీర్ రెడ్డి. స్టేట్ ఫుడ్ సెక్యూరిటీ డైరెక్టర్ ప్రసాద్ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అందం సంజీవరెడ్డి సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ అదనపు కలెక్టర్ రాంబాబు డీఎస్ఓ సతీష్ కుమార్ పవర్ జిల్లా ఎస్పీ నరసింహ ఆర్డీవో వేణుమాధవరావు డిఎస్పి ప్రసన్నకుమార్ తాసిల్దార్ హరిప్రసాద్ ఎంపీడీవో లాజర్ శోభన్ బాబు రెవెన్యూ పోలీస్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ దివాకర టి.ఎస్ ను అభినందించిన మంత్రి సీతక్క

**కేవలం 6 నెలలలోనే ఎలిశెట్టిపల్లి గ్రామంలోపాఠశాల నిర్మాణం**

**నాణ్యమైన విద్యా బోధన విద్యార్థులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి**

*ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త*

ఏటూరునాగారం మండలం ఎలిశెట్టిపల్లి గ్రామంలో 15 లక్షల నిధులతో నిర్మించిన మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనంను శుక్రవారంరాష్ట్ర మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఎలిశెట్టిపల్లి గ్రామంలో పాఠశాల శిథిలావస్థలో ఉండటంతో నూతన పాఠశాలను నిర్మించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించడంతో కేవలం 6 నెలల సమయంలోనే ప్రాథమిక పాఠశాలను అన్ని రంగులతో నిర్మించి ఈరోజు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చదువు ద్వారా మారుమూల ప్రాంతాల కుటుంబాలలో కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని దీనిలో భాగంగానే ఎలిశెట్టిపల్లి గ్రామంలో పాఠశాల నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు.మంచి అధికారుల ద్వారానే త్వరితగతిన అభివృద్ధి సాధించవచ్చని దానికి నిదర్శనమే ఎలిశెట్టిపల్లి గ్రామంలో నిర్మించిన పాఠశాల అని అతి తక్కువ కాలంలోనే పాఠశాలను పూర్తిస్థాయిలో అన్ని మౌలిక సదుపాయాలతో నిర్మించిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ను మంత్రి అనసూయ సీతక్క ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఓ చంద్ర కళ, పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, తహసిల్దార్ జగదీశ్వర్, ఎం పి డి ఓ కుమార్, ఎం ఈ ఓ, సెక్టోరల్ అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

వర్షాకాల సీజన్ సమీపించినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్‌జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో అన్నారు. శుక్రవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించి మరిపెడ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 9వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, కమ్యూనిటి హెల్త్ సంటర్స్‌లు, సబ్‌సెంటర్‌లలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని, గ్రామపంచాయతీలు, మున్సిపల్ పరిధిలో పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహిస్తూ షెడ్యుల్ ప్రకారం శానిటేషన్ నిర్వహించాలని సూచించారు. వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ముందస్తుగా తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

# ఒంటరిగా వెళ్తున్న మహిళలే టార్గెట్

మహిళల మెడలో నుండి బంగారు పుస్తెల తాళ్లను చోరీ చేస్తున్న అన్నా, తమ్ముళ్ల అరెస్టు

.. రూ. 19 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, 2 సెల్ ఫోన్లు, 4 బైకులు స్వాధీనం

.. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై ॥:** ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న మహిళలని టార్గెట్గా తీసుకొని అన్నదమ్ములను అరెస్టు చేసినట్లు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నిందితులనుంచి రూ. 19 లక్షల విలువైన 19.5 బరువు కలిగిన బంగారు పుస్తెల తాళ్లు, 2 సెల్ ఫోన్లు చోరీకి వినియోగిస్తున్న 4 బైకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఎస్పీ వెల్లడించారు. త్రిపురారం మండలం నీలాయిగూడెం గ్రామానికి చెందిన రావిరాల పవన్ లిఫ్ట్ టెక్నీషియన్ గా పనిచేస్తూ ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నాడు. అదే గ్రామానికి చెందిన. రావిరాల రాజు డ్రైవర్ గా పని చేస్తూ ప్రస్తుతం సంఘీ టెంపల్ దగ్గర (హైదరాబాద్) నివాసం ఉంటున్నాడు. ఇరువురు జల్సాలకు అలవాటు పడి ఈజీగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకుంటూ వారి మెడలో ఉన్న పుస్తెల తాళ్లను చోరీ చేస్తున్నారన్నారు. ఈనెల 4వ తేదీన చండూర్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మారగోని బుచ్చమ్మ మధ్యాహ్నం సమయంలో తన చెల్క దగ్గరి నుండి ఇంటికి నడ్చుకుంటూ వస్తుండగా గొల్లగూడెం గ్రామంలో బాధితురాలి దగ్గరికి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి వెనుక కూర్చున్న వ్యక్తి బైక్ దిగి బాధితురాలితో ఇడికుడకు దారి ఎటు అని అడుగుతూ మాటల్లో పెట్టి బాధితురాలి మెడలో ఉన్న 03 తులాల పుస్తెల తాడును లాక్కొని పారిపోయారన్నారు. ఈ విషయం పై చండూర్ పోలీసు స్టేషన్ లో బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందనీ,. నల్గొండ ఎస్పి శరత్ చంద్ర పవార్ సూచనల మేరకు నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో చండూర్ సిఐ కె. అది రెడ్డి ఆధ్వర్యంలో చండూర్ ఎస్ఐ యన్. వెంకన్న, కనగల్ యస్ ఐ పి. విష్ణు మూర్తి, సిబ్బంది నాలుగు టీమ్ లుగా ఏర్పడి కేసును త్వరితగతిన చేదించారన్నారు. ఈ చైన్ స్నాచింగ్ కేసు దర్యాప్తులో భాగంగా శుక్రవారం ఉదయం 07.30 గంటల సమయంలో నిందితులైన రావిరాల పవన్, రావిరాల రాజును చండూరు మండలం తాస్కానిగూడెం శివారులో వాహనాలు తనికి చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించగా వారిని పట్టుబడి చేసి విచారించగ నేరస్తులు నేరని అంగీకరించారన్నారు. నిందితులు ఒప్పుకోలు ప్రకారంగా వారి నుండి 19.5 తులాల 08 బంగారు పూస్తేల తాడులు (విలువ 19 లక్షలు), 02 సెల్ ఫోన్లు, దొంగతనం చేయడానికి ఉపయోగించిన 04 మోటార్ సైకిళ్ళ లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరిచామని అన్నారు. ఈ కేసును త్వరితగతిన చేదించిన నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, చండూర్ సి ఐ కె. అది రెడ్డి, చండూర్ ఎస్ఐ యన్. వెంకన్న, కనగల్ యస్.ఐ పి. విష్ణు మూర్తి, సిబ్బంది ఉపేంద్ర చారి, శ్రీకాంత్, కార్తీక్, హరున్, నగేష్, అనిల్, ఖలీల్, రమేష్, నరేందర్ లను నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అబినందించి రివార్డులను అందజేశారు.

## నేరాలు-దారుణాలు

### నారాయణాద్రి రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య




**నల్లగొండ, ప్రభాత వార్త, జూలై ॥:** ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఉద్యోగం లేకపోవడంతో మనస్థాపం చెంది రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే ఎస్సై బొడిగే రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాల మండలం నేరేడ గ్రామానికి చెందిన రూపాని అఖిల్ (24) గతంలో ప్రైవేట్ జాబ్ చేస్తూ ఉండేవాడు. ప్రస్తుతం గత సంవత్సరం నుండి ఎలాంటి పని చేయకుండా ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నాడు అతని చదువుకు తగ్గ ఉద్యోగం దొరకకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ జీవితం పై విరక్తి చెంది చావాలనే ఉద్దేశంతో చిట్యాల రైల్వే స్టేషన్ యార్డ్ లో రైలు పట్టాలపైకి వచ్చి తిరుపతి నుండి లింగంపల్లి వైపు వెళ్తున్న నారాయణాద్రి ఎక్స్ప్రెస్ రన్నింగ్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుని మరణించినాడు. మృతుని బంధువులకు ఫిర్యాదు మేరకు రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు అపహరణ

**భువనగిరి రూరల్ జూలై ॥ ప్రభాతవార్త :** మహిళ మెడలో బంగారు గొలుసు అపహరించిన సంఘటన భువనగిరి పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణ కేంద్రంలోని పోచమ్మ వాడకు చెందిన పోతంశెట్టి శారద( 65 ) శుక్రవారం ఆరోగ్యరీత్యా ఆస్పత్రికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వెనుక నుండి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్ పై వచ్చి ఆమె ఖీపుస్తెల తాడుఖీ (బంగారు గొలుసు) లాక్కొని పారిపోయారు. స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డుల పంపిణీ

నిడమనూరు ప్రభాతవార్త జూలై 11



నిడమనూరు మండలం ముప్పారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మాజీ సర్పంచ్ అల్లంపల్లి మైసయ్య ఆర్థిక సౌజన్యంతో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డులను శుక్రవారం నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని ఆయన అన్నారు. ప్రభుత్వ బడుల్లో చదివిన విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. అనంతరం దాత మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి అల్లంపల్లి మైసయ్యను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్, మండల యూత్ అధ్యక్షులు నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, యువ నాయకులు అల్లంపల్లి ప్రసాద్, కాంప్లెక్స్ హెచ్ఎం ఒట్టే రాములు, ఉపాధ్యాయులు కోటయ్య గుండెబోయినలక్ష్మయ్య, రవి, పరమేష్ గౌడ్, మల్లప్ప పాపయ్య, వెంకన్న స్వరాజ్యం శంకర్ యాదయ్య రాములు, దుర్గయ్య, రాజేందర్, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## క్రస్ట్ గేట్లను తాకిన నాగార్జున సాగర్ నీటిమట్టం



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై ॥** నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లకు తాకినా సాగర్ నీటిమాట్టం ఎగువ శ్రీశైలం జలాశయం నుంచి వరద పోటెత్తడంతో శుక్రవారం మధ్యాహ్నానికి సాగర్ నీటిమట్టం 546 అడుగులతో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను తాకింది. ఈ ఏడాది జులై నెలలో కృష్ణమ్మ ముందుగా జలాశయానికి వరద ప్రారంభమైంది.వరద ప్రవాహం ఇలాగే కొనసాగితే వారం రోజుల్లో నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకుంటుంది.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు సూచించారు

నల్గొండ జిల్లా ఎస్పీ



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై ॥**శుక్రవారం ఉదయం నాగార్జునసాగర్ నేషనల్ హైవే బ్లాక్ స్పాట్లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ వింగ్ సిఐ అంజయ్య నేషనల్ హైవే డి ఈ మురళీకృష్ణ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుండి ఎస్ ఈ వీ గీత ఏఈ కే శేఖర్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి రాఘవరావు ఫ్ డిఓ నాగార్జునసాగర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సతీష్ , హాలియా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కల్పన నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ విజయపురి టౌన్ ఎస్సై జి ముత్తయ్య పాల్గొనడం జరిగింది

## కిరాణా అండ్ బేకరీ అసోసియేషన్ అధ్యక్షులు చీదెళ్ళ శ్రీనివాస్



**నిడమనూరు ప్రభాతవార్త జులై** నిడమనూరు పట్టణ కిరాణా అండ్ బేకరీ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో నిడమనూరు పట్టణానికి చెందిన చీదెళ్ల శ్రీనివాస్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కామిశెట్టి కుమార్, సెక్రటరీగా కమ్మల శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జాయింట్ సెక్రెటరీగా చిత్తూరు కిరణ్ కుమార్, కోశాధికారిగా కోటిరా వెంకన్న, గౌరవ అధ్యక్షులుగా మిట్టపల్లి రాంబాబు ను ఎన్నుకున్నారు. ఎన్నుకున్న వారిని అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ ఎన్నిక పట్ల అసోసియేషన్ సభ్యులు వారికి అభినందనలు తెలిపారు.

## సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకోవాలి



**హాలియా, ప్రభాతవార్త, జూలై ॥:** సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆరు మండలాల రైతులకు జాతీయ ఆహార భద్రత పోషణ నిర్వహణ పథకం ద్వారా రైతులకు ఉచితంగా కందిరకం విత్తన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం ఎన్నమల సత్యం, కొండా శ్రీనివాస్ రెడ్డి, కలసాని చంద్రశేఖర్, పడిశాల బుచ్చిరెడ్డి, హాలియా డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.సరిత 6 మండలాల వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు

**హాలియా, ప్రభాతవార్త, జూలై ॥:** అనుముల మండలంలోని పేరూరు స్వయంభు సోమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఒక కోటి 25 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, దేవస్థానం చైర్మన్ రిక్కల కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పురాతనమైన శివాలయానికి పూర్వాభావం తెచ్చేందుకు మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, గౌని రాజ రమేష్ యాదవ్, బొంపాల లింగయ్య, చెరుపల్లి ముత్యాలు, మల్లెడి భానుచందర్ రెడ్డి, గోలి జగన్, రిక్కల సుధాకర్ రెడ్డి, పేర్ల బాలు, కరేడ్ల నరసింహ, అన్వరుద్దీన్, మజార్ భాయ్, బొంగరాల యేసు, ఆలయ కమిటీ సభ్యులు దుండిగల నరసింహ, ఆంగోతు పాండు, ఎడవల్లి సునీత, చెన్నబోయిన శ్రీనివాస్, జానపాటి వెంకన్న,అర్చకులు రాకేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# క్యాబినెట్ లో 42 శాతం బీసీ రిజర్వేషన్ ఆమోదం పట్ల పాలాభిషేకం హర్షం



మునగాల జూలై 11 (ప్రభాతవార్త)

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల. జైపాల్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరావు లు మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వము నిలుపుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు.గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిష త్ ఎన్నికలు త్వరలో జరగనున్నందున బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42!! రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం అభినందనీయమన్నారు.ఎన్నికల్లో బీసీలు పోటీ చేసే అవకాశం వచ్చిందన్నారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపి రిజర్వేషన్ బిల్లు ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. తొలుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పుల. జానకి రెడ్డి, అమరబోయిన .మట్టయ్య, తక్కెళ్లపాటి. సాయి, శంకర్, శ్రీనివాస్, కాసర్ల .శ్రీను, గుండు నాగేశ్వరరావు. కాసర్ల. వెంకట్, చింతకాయల . నాగరాజు, మండవ. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం



కోదాడ, జులై 11, (ప్రభాతవార్త):

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పలువురు బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పెరిక కల్యాణ మండపంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం మంత్రివర్గం తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకు రావడానికి నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘం డివిజన్ అధ్యక్షులు కాసాని శివ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ సభలో, జోడో యాత్రలో తమ నాయకుడు రాహుల్ గాంధీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని చేసిన డిమాండ్ ప్రకారం తొలిసారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బీసీల సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. బలహీన వర్గాలు బలోపేతం అయ్యేందుకు ఈ బిల్లు ఎంతో దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషబోయిన భాస్కర్, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఈదుల కృష్ణయ్య, బీసీ సంఘం నాయకులు కందుల కోటేశ్వరరావు రామినేని శ్రీనివాసరావు చింతలపాటి శ్రీనివాసరావు, పుల్లూరి అచ్చయ్య,బడేటి వెంకటేశ్వర్లు, మూసి శ్రీనివాస్, నక్క చంద్రం, బుడిగం నరేష్,చిలక రమేష్, పిట్టల లక్ష్మయ్య, మూసి మట్టయ్య, వీరబాబు, రామయ్య, సైదిబాబు, మైలారి శెట్టి సైదయ్య, అమర గాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే రుణాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



కోదాడ, జూలై 11, (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఐ బి.డీపీఎం బెనర్జీ అన్నారు. శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిర మహిళ శక్తి సంబరాల లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ ను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం గా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిర మహిళ శక్తి పేరుతో కృషి చేస్తున్నదని, ప్రతి ఒక్క మహిళ కు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రూప్ లో సభ్యులు తప్పకుండా ఇన్సూ రెన్స్ చేసుకోవడం తో కుటుంబం లో పెద్ద దిక్కును కోల్పోయినప్పుడు బీమా తో ధైర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి యం యం కర్ణాకర్, తెలంగాణ సాంస్కృతి సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్, మాగి శంకర్, పల్లెల రాము, గద్దం ఉదయ్, గంట భిక్ష పతి ,పాక ఉపేందర్ ,కుందమల్ల నాగలక్ష్మి ,గజ్జి మంజుల, సిరి పంగి రాధ ,మల్లమ్మ , సి సి లు, వి బి కె లు తదితరులు పాల్గొన్నారు.

# మహా గర్జన ను విజయవంతం చేయండి



నడిగూడెం, జూలై 11, (ప్రభాతవార్త):

ఈనెల 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి గద్దం కాసిం అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నూక పంగు గురవయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 4016నుండి 6016 పెంచాలని అదేవిధంగా ఆసరా పెన్షన్ దారులైన వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికులకు 2016 రూపాయల నుండి 4016 రూపాయలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, రాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలతచౌదరి, మహాజన సోషలిస్టు పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మిట్ట గడుపుల మోషే మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దున్న రాజు మాదిగ, నాయకులు తూము వెంకటేశ్వర్లు రావు, బీరవెల్లి వెంకటమ్మ, లంజపల్లి సైదులు, మహేష్ ,జి సైదులు, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.


## పథకాలపై కళాజాత

నడిగూడెం, జూలై 11, (ప్రభాతవార్త):

ఇందిరా మహిళా శక్తి సంబరాలలో ' నడిగూడెంలో శుక్రవారం ప్రభుత్వ పథకాలపై కళాజాత నిర్వహించారు. మహిళలకు ప్రభుత్వము అందించే వడ్డీ లేని రుణాలు, మహిళల ఆర్థిక పరిపుష్టికి అమలు చేస్తున్న పథకాలు, బీమా సౌకర్యము తదితర అంశాల గురించి కళాజాత ద్వారా వివరించారు. మహిళలను చైతన్యపరిచారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరి సింగ్, ఏపీఎం రామలక్ష్మి , సమ భావన సంఘాల సభ్యులు



## కోదాడ వార్త



## రేషన్ డీలర్ల మండల నూతన అధ్యక్షుడిగా కోటయ్య ఎన్నిక

అనంతగిరి జూలై 11 (ప్రభాత వార్త):





మండల రేషన్ డీలర్ల నూతన కమిటీకి శుక్రవారం ఏకగ్రీవం ఎన్నిక జరిగింది. రేషన్ డీలర్ల మండల గౌరవ అధ్యక్షుడు అంతయ్య ఆధ్వర్యంలో డీలర్లు సమావేశం ఏర్పాటు చేసుకొని మండల అధ్యక్ష, ఉపాధ్యక్షుడును ఏ క గ్రీ వం గా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అమీనాబాద్ రేషన్ డీలర్ కోటయ్య,ప్రధాన కార్యదర్శిగా అనంతగిరి రేషన్ డీలర్ కుక్కల శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండలంలోని రేషన్ డీలర్లు అందరూ సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కోటయ్య మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి తనను మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డీలర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రేషన్ డీలర్ల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తామని, ఎవరికి ఎలాంటి హాని కలగకుండా ముందుండి సమస్యలను పరిష్కరిస్తానని, డీలర్ల భాగం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడి, అందరికీ న్యాయం జరిగేలా కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్లు పాల్గొన్నారు.

## అర్జున మొక్కతో గుండె పదిలం



. కోదాడ, జూలై 11, (ప్రభాతవార్త):

అర్జున మొక్కతో (తెల్ల మద్ది) గుండె ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ జకోటియా అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామం ఊర చెరువు కట్టపై స్థానిక నాయకులతో కలిసి తెల్ల మద్ది విత్తనాలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె ఆరోగ్యానికి, పదిలంగా ఉండడానికి తెల్ల మద్ది తో తయారుచేసిన పొడి మరియు రసం దోహదపడుతుందన్నారు. అదేవిధంగా శరీరంలోని ముఖ్య భాగాల పటుత్వానికి ఈ మొక్క ఉపయోగపడుతుందన్నారు. అవకాశమున్న మేరకు ప్రతి ఒక్కరు ఈ మొక్కలను నాటుకునేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో కనగాల నారాయణ కనగాల పుల్లయ్య సామ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జన్మభూమికి కమల దళపతి



కోదాడ, జూలై 11, (ప్రభాతవార్త):

నూతనంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన నారపరాజు రామచంద్రరావు అధ్యక్షుడైన అనంతరం తొలిసారిగా తన సొంత గ్రామమైన మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామానికి ఈ నెల 14న రానున్నట్లు స్థానిక బిజెపి నాయకులు కనకాల వెంకటరామయ్య నూనె సులోచనలు శుక్రవారం తెలిపారు. హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో అధ్యక్షుని కలిసి శుభాకాంక్షలు తెలిపి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈనెల 14న నల్లబండగూడెం గ్రామానికి వచ్చి అనంతరం 15వ తేదీన పట్టణంలో మేధావులతో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. సమావేశానంతరం రాష్ట్ర అధ్యక్షునికి సన్మాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# కుటుంబ నియంత్రణను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

## జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి



*భువనగిరి, జులై 11 ప్రభాతవార్త:*

జనాభా పెరుగుదల వలన కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు కుటుంబ నియంత్రణ ప్రోత్స హించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రి నుంచి భువనగిరి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రపంచంలో ఇప్పటికే భారతదేశం జనాభాలో మొదటి స్థానంలో ఉందని, దాదాపుగా 150 కోట్ల మంది ప్రజలతో భారతదేశం ముందుందన్నారు. ఈ విధంగా జనాభా పెరుగుట వలన మానవుల అవసరాలకు కావలసిన అనేకమైనటువంటి వనరులను సమకూర్చలేక భారతదేశము ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి, గృహం మరియు ప్రకృతి పరమైనటువంటి వనరులను సమకూర్చుకోలేక ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కు జనాభా పెరుగుట వలన కలిగే ఇబ్బందులను తెలియజేస్తూ ప్రజలలో ఒక అవగాహన కల్పించి జనాభా నియంత్రణకు కృషి చేయాలన్నారు .జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.మనోహర్ మాట్లాడుతూ..జనాభా పై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందరూ ముఖ్య పాత్ర పోషించాలని, జనాభా పెరుగుదల వలన కలిగే నష్టాలు గుర్చి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఒక్క సంతానంతో కుటుంబ నియంత్రణకు ప్రజలను ప్రోత్సహించాలని, స్పేసింగ్ మెథడ్ గురించి ప్రజలలో అవగాహన కల్పించి వారికి మోటివేషన్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పాండు, ప్రోగ్రామ్ ఇంచార్జి డాక్టర్ యశోద, ప్రోగ్రాం అధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్స్, ఎం.పి.హెచ్.ఓ లు, సూపర్ వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు , నర్సింగ్ విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# భువనగిరి



# బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కు భారత్ సేవ రత్న జాతీయ అవార్డు

*మోత్కూర్ జులై 11 ప్రభాతవార్త*



సామాజిక సేవలు అందిస్తూ ఆపదలో ఉన్న వారికి తనవంతుగా సహాయం అందిస్తున్న ఆర్ఎంపి వైద్యుడు బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోకట బిక్షంకు త్యాగరాజ గానసభ కళావేదికలో మనము ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత్ సేవా రత్న జాతీయ అవార్డు శుక్రవారం అందుకున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం తెలిపారు. శుక్రవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఐదు సంవత్సరాలుగా నిరంతరం సేవా కార్యక్రమాలు అందిస్తూ ప్రజలను మండల పొందిన తనకు మనం ఫౌండేషన్ గుర్తించి అవార్డు ప్రశంసా పత్రం అందజేయడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి, ఈ యస్ నల్లవ రాజు, రాజేంద్ర కుమార్, ప్రణయ్, దైవాజ్ఞ శర్మ, శివలీల, సింగర్ అర్చన, రిపోర్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



*భువనగిరి రూరల్ జూలై 11 ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణంలో శుక్రవారం ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్, గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్టల్లు, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు, వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. పరిసర ప్రాంతాలు శుభ్రంగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వంట సామాగ్రిని వెలుతురు ఉన్న ప్రదేశాలలో భద్రపరచాలని,ఈగలు, బొద్దింకలు,ఎలుకలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

# సంక్షేమ పథకాలపై విస్తృత స్థాయిలో ప్రచారం

## జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు



*భువనగిరి ,జులై 11ప్రభాతవార్త:*

మహిళా శక్తి పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకాలపై జిల్లాలోని వివిధ మండలాలలో, గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటపాటల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కొరకు ఇందిరా మహిళ శక్తి పథకం చేపట్టి మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే గొప్ప ఉద్దేశంతో ప్రతి మహిళ వివిధ వ్యాపార రంగాలలో సాధికారిత సాధించాలని విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బస్సులు, పెట్రోల్ బంకులు,హోటళ్లు, మహిళ క్యాంటీన్లు వంటి వ్యాపార రంగాలలో భాగస్వాములుగా రాణిస్తున్నట్లు తెలియజేస్తూ, మహిళలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వివరిస్తూ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు.ఇందిరా మహిళా శక్తి పథకాలను వినియోగించుకునేలా సమాచారాన్ని గ్రామ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

# అదాని లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దు

## కాలుష్య కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే సహించేది లేదు

*రామన్నపేట, జులై 11 ప్రభాతవార్త:*



మండల కేంద్రంతోపాటు కొమ్మాయిగూడెం మరియు సిరిపురం గ్రామాల మధ్య గల భూములలో ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని, కాలుష్య కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే సహించేది లేదని రామన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో అదాని లాజిస్టిక్ కంపెనీ లిమిటెడ్ వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని కోరుతూ మండల కేంద్రంలో వేయి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్, ఎంపీడీవో, రామన్నపేట గ్రామపంచాయతీ కార్యదర్శి కు అందజేశారు. కానీ ఏ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారన్నది తెలియపరచలేదని, అదాని గ్రూప్ కంపెనీ వారు ఏ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారో ప్రజలకు గ్రామసభ ఏర్పాటుచేసి తెలియపరచాలని డిమాండ్ చేశారు. కాలుష్యకారక కంపెనీలకు ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ,కాబట్టి కాలుష్య కారక ఎలాంటి కంపెనీలకు మండలంలో అనుమతులు ఇవ్వవద్దని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు జింకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, జెల్లవెంకటేశం, వనం చంద్రశేఖర్, ఎండి జమీరొద్దీన్, ఎండి అక్రమ్, పెద్ద గోని వెంకటేశం, బొడ్డు సాలయ్య, ఎండి నాసర్, కోట సుధాకర్, కూనూరు కృష్ణ, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్, దేవిడ్ శేఖర్, మోటె రమేష్, ఎండి మన్సూర్, నోముల ప్రవీణ్, మిర్జా ఇనాయత్ బేగ్, మినుముల సందీప్, అస్లం బేగ్, మోటె మహేష్, ఎండి కరీం, గురుకు శివ, అజర్, లవణం సాయి, నిజామొద్దీన్, గంగాపురం శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*

కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది ఎ సంపత్ కుమార్ఏఐసిసి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఏఐసిసి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఆడం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సొప్తాగత ఎన్నికల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్,ఉమ్మడి నల్గొండ ఇంచార్జ్ డాక్టర్ ఎ సంపత్ కుమార్ హాజరై మాట్లాడుతూ జిల్లా లో ఉన్నటువంటి మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, పోటీ చేసే అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. సమన్వయంతో పనిచేయాలని,కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రతి ఎమ్మెల్యేకు రెండు చొప్పున నామినేట్ పదవులు ఉన్నాయని ప్రతి ఒక్కరు కూడా అవకాశం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా మహిళా అధ్యక్షులు,మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్లు, టౌన్ అధ్యక్షులు, బ్లాక్అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సొంత ఇంటిని కూతురుకు గిఫ్ట్ డీడ్ చేసి..

## కొడుకు పై మెయింటినెన్స్ కేసు వేసిన తండ్రి

### .ఆమరణ నిరాహార దీక్ష లో కొడుకు

మునుగోడు జూలై 11 ప్రభాత వార్త

ఇల్లు ని కూతురు పేరు మీద గిఫ్ట్ డీడ్ చేసి తమను పట్టించుకోవడం లేదు తన ఇల్లు తనకి ఇప్పించాలని కొడుకు పై ఆర్డిఓ ఆర్డర్ తెచ్చుకున్న సంఘటన నల్గొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామంలో వెలుగు చూసింది. బాధిత కుటుంబం శుక్రవారం గ్రామపంచాయతీ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. బాధితుడు కోడి రాములు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగారం గ్రామానికి చెందిన కోడి చంద్రయ్య తన కూతురు చందూరుకు చెందిన బుపిపా!!క కోడి అలివేలుకు 2018లో తాము ఉమ్మడిగా నివాసం ఉంటున్న ఇంటిని గిఫ్ట్ డీడ్ చేయడం




జరిగిందన్నారు. ఇటీవల నా తండ్రిగారైన కోడి చంద్రయ్య ఇల్లు తనదేనని ఆర్డిఓ గారికి తప్పుడు ఫిర్యాదు ఇచ్చి ఇల్లు ఖాళీ చేయాలని ఆర్డర్ తీసుకున్నాడని ఆరోపించారు 28 సంవత్సరాలుగా ఉమ్మడిగా నివాసం ఉంటున్న ఇంటిని తన తండ్రి తనకు తెలియకుండా చెల్లెలుకు పెళ్లికి ముందే గిఫ్ట్ డీడ్ చేయడమే కాకుండా పోలీసుల ద్వారా ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు ఉన్నారని చెప్పిన వినకుండా పదేపదే పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఇల్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై నల్గొండ సివిల్ కోర్టును ఆశ్రయించడంతోపాటు జిల్లా కలెక్టర్ అప్పీలు కు కూడా వెళ్ళామని వాస్తవాలు విచారించి తమకు న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.




## ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

చింతపల్లి,11జూలై,ప్రభాతవార్త:



పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాలప్రకారం శుక్రవారం మండల పరిధిలోని విజయమూరు గ్రామశివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో రైడ్ చేయగా,ఐదుగురు వ్యక్తులను పట్టుబడిచేసి వారివద్ద నుండి 4మోటార్ సైకిల్స్,4 సెల్ఫోన్లు,12,200 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కాంగ్రెస్ హస్తం...బిసిల నేస్తం: ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి,11జూలై,ప్రభాతవార్త:

రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే ఆధారంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుతవనం కల్పిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని తీదేడు గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రీన్కో జూక పవర్ప్లాంట్‌వారు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను,గ్రామపంచాయతీ కార్యాలయంవద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్వో వాటర్ ప్లాంట్‌ను విద్యార్థులు,గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.తీదేడు గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న గ్రీన్కో సోలార్‌ప్లాంట్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లోఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లోఇచ్చిన వాగ్దానం ప్రకారం కామారెడ్డిలో బిసి డిక్లరేషన్‌కు కట్టుబడి రాష్ట్ర జిల్లా,మండల యూనిట్లుగా బిసిలకు పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ తీసుకువచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బిసిలకు రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపిటిసిలు,ఎంపిపి,జెడ్పీటిసిలు అన్ని స్థానాలను కైవసం చేసుకునేందరకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని అన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించి,పనులను ప్రారంభించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మఇండ్లు అందుతాయని హామీ ఇచ్చారు.పాఠశాల ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో





భాగంగా ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుజాత,గ్రీన్కో సోలార్ ఇన్చార్జ్ బాష,మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,డిసిసి కార్యదర్శి ఎరుకల వెంకటయ్యగౌడ్,మాజీ ఎంపిపి భవాని పవన్‌కుమార్, దొంతం సంజీవరెడ్డి,తీదేడు మాజీతాజా సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి,మాజీ జడ్పీటిసి హరిలాల్‌నాయక్, యాదిగౌడ్,దానరి శ్రీనివాస్‌యాదవ్,ఏపివో శౌరిరెడ్డి,మాల్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ హనుమా,స్కూల్ హెడ్మాస్టర్ గడ్డం సురేందర్, నర్సి రెడ్డి,బాలేమియా,గ్రామస్తులు,ప్రభుత్వ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఏపివో విధుల్లో చేరిన జయరాజ్

మర్రిగూడ,11జూలై,ప్రభాతవార్త:



డిండి మండలంలో ఏపివోగా విధులు నిర్వహిస్తున్న జయరాజ్ వైద్య సెలవులపైవెళ్లి తిరిగి ఏపివోగా డిఆర్‌డిఏ పిడి ఉత్తర్వుల మేరకు శుక్రవారం మర్రిగూడ మండల ఏపివోగా విధుల్లో చేరినట్లు మర్రిగూడ ఎంపిడిఓ జిని మున్నయ్య తెలిపారు.కాగా గత సంవత్సరంనుండి ఇన్చార్జ్ ఏపివోగా వివేక్ విధులు నిర్వహించారు.

## స్నేహితుని కుటుంబానికి సంతోష్‌యాదవ్ చేయూత

మర్రిగూడ,11జూలై,ప్రభాతవార్త:

మర్రిగూడ మండలంలోని అజిలాపురం గ్రామానికి చెందిన మెగావత్ లచ్చిరాంనాయక్ ఇటీవల అకాల మరణం చెందాడు.లచ్చిరామ్‌ది నిరుపేద కుటుంబం.విషయం తెలుసుకున్న తోటి పదవతరగతి స్నేహితుడు,బిఆర్ఎస్ యువజననాయకుడు,సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్‌యాదవ్ శుక్రవారం అజిలాపురం గ్రామానికి చేరుకుని లచ్చిరామ్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.,మృతుడైన తన స్నేహితుడు లచ్చిరామ్ కుటుంబసభ్యులకు నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులు,50కెజిల బియ్యంతోపాటు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామిడి వెంకట రమణారెడ్డి,అజిలాపురం పుల్లయ్య,మెగావత్ చందునాయక్, చామకూర ముత్తు,వనపర్తి శంకర్,వల్లంల శ్రీశైలం,ముడ్డ వెంకటేష్,వడపల్లి గణేష్,ఇరగోని శ్రీను,తదితరులు ఉన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ యువ నాయకుడు అభిషేక్ నాయక్ జన్మదిన వేడుకలు

కొండమల్లేపల్లి,11జూలై,ప్రభాతవార్త:

మండల బిఆర్ఎస్ యువ నాయకుడు ఇస్లావత్ అభిషేక్‌నాయక్ 24వ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అభిషేక్‌నాయక్ జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్‌పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీనాయకులు,కార్యకర్తలు అభిమానులు భారీగా తరలిరాగా,అందరి సమక్షంలో భారీ కేక్ కటచేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నాయక్ మాట్లాడుతూ యువనాయకుడు అభిషేక్‌నాయక్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,భగవంతుడు మంచి భవిష్యత్తును ప్రసాదించి రాజకీయంగా





మంచి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందుఅభిషేక్ జన్మదినం సందర్భంగా పట్టణకేంద్రంలో జాతీయ రహదారులవెంట భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన అభిమానులు బాణాసంచాలు కాలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శంకర్‌నాయక్,బషీర్,దీప్లాల్, రామావత్ తులసి రామ్, పంగ లాలయ్య,రమేష్ నాయక్,షేక్ ఇస్మాయిల్,హరికృష్ణ,హబీబ్, వెంకటేష్, బిఆర్ఎస్‌పార్టీ శ్రేణులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, పాల్గొన్నారు.

## ఎస్కే రంజాన్ పదవి విరమణ సన్మానోత్సవం



నాంపల్లి,11జూలై,ప్రభాతవార్త:

పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు ఎస్‌కె.రంజాన్ పదవి విరమణ సన్మానోత్సవం పాఠశాలలో ఉపాధ్యాయులు,విద్యార్థులమధ్య శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల అభివృద్ధికి రంజాన్ చేసిన సేవలను పలువురు ఉపాధ్యాయులు,గ్రామస్తులు కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిఎస్ యుటిఎఫ్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఎడ్ల సైదులు,జిల్లా కార్యదర్శి గేర నరసింహ,టిఎస్‌యుటిఎఫ్ నాంపల్లి మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ,ఎంఈవో కె.మల్లిఖార్జునరావు,చింతపల్లి మండల ఎంఈవో నీరుడు అంజయ్య,చింతపల్లి టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ,నాంపల్లి మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న,చింతపల్లి ప్రధాన కార్యదర్శి ఎం.ఆనంద్‌బాబు,పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు నక్క యుగేందర్,వివిధ సంఘాల నాయకులు,పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

చింతపల్లి,11జూలై,ప్రభాతవార్త:

అనాజిపురం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిరుపయోగంగా మారాయని మండల బీఎస్పీ పార్టీ అధ్యక్షులు ముదిగొండ మొగలయ్య అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌ఇండ్లు నిర్మాణాలు పూర్తయినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయడంలో జాప్యం చేస్తుందని ,నిర్మాణాలు పూర్తయి ఏండ్లుగడిచి,శిథిలావస్థకు చేరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇండ్ల పంపిణీ గురించి పట్టించుకో కపోవడం ధారుణమన్నారు.వర్షాకాలం కావడంతో ప్రస్తుతం గ్రామల్లో నివసిస్తున్న కొందరి ఇండ్లు శిథిలావస్థకు చేరి వర్షానికి ఎప్పుడు కూలిపో తాయో అన్న భయంతో నివాసితులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే గతంలో ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రకారం ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## లయన్స్ క్లబ్.. నవ్య క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం

ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న కార్యక్రమం

రోగుల కోసం లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం

మున్సిపల్ కమిషనర్.. రంజిత్ కుమార్

**నకిరేకల్ .ప్రభాతవార్త .జూలై ॥** లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ జన్మదినం సందర్భంగా నకిరేకల్ పట్టణంలో ప్రారంభించిన అల్పాహారం కార్యక్రమం కొనసాగుతున్న నిరంతరం ఈ కార్యక్రమం చేపట్టే దిశలో భాగంగా శుక్రవారం నకిరేకల్ లయన్స్ క్లబ్.. నవ్య క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ముజఫర్ జ్ఞాపకార్థం వారి సతీమణి కుమారి వారి కుమారులు సమీర్.. సమీ లు నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అటెండెన్స్ కు సుమారు 100 మందికి అల్పాహారం అందించారు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్ ప్రారంభించారు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు నకదాల పాపిరెడ్డి జిల్లా గ్యాట్ లీడర్ ఎర్ర శంభులింగారెడ్డి ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్రావు ట్రస్ట్ కార్యదర్శి ఎల్లపు



రెడ్డి యాదగిరి రెడ్డి బాణాల రాంరెడ్డి నవ్య క్లబ్.. సెంటినియల్ క్లబ్ అధ్యక్షులు రమాదేవి.. ప్రేమ్ నాథ్ రెడ్డి లయన్స్ క్లబ్ కార్యదర్శి సూర్య చంద్రరావు.. కోశాధికారి అండే వెంకన్న క్లబ్ ప్రతినిధులు కోటగిరి రమేష్ టీ ప్రభాకర్ రావు వరకాంతం నారాయణరెడ్డి దుస్సా సత్యనారాయణ నామిరెడ్డి కృష్ణారెడ్డి సామంతపురి మురళి వు ప్పల సంతోష్ మునీందర్ రావు శివకోటి ఆంజనేయులు పోతుల శ్యామ్ ఆసుపత్రి డాక్టర్ సుశ్రుత క్లబ్ పి ఆర్ ఓ వడ్లకొండ రామసాయిలు లయన్స్ క్లబ్.. నవ్య.. సెంటినీయల్ క్లబ్ సభ్యులు పలువురు పాల్గొన్నారు..




## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు

ముఖ్యమంత్రికి పాలాభిషేకం చేసిన నకిరేకల్ ప్రజలు



**ప్రభాతవార్త నకిరేకల్ జులై ॥** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడాన్ని హర్షిస్తూ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు అందరికీనల్లగొండ జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాలాభిషేకం చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పన్నాల రాఘవరెడ్డి, మార్కెట్ చైర్మన్ గుత్త మంజు మాధవరెడ్డి, వార్డు కౌన్సిలర్ వ్యాసారపు వెంకన్న, మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు బీసీ సంఘాల నేతలు,మహిళా కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులుఎన్ ఎస్ యు ఐ నాయకులతో కలిసి పాలాభిషేకం చేసిన కార్యక్రమంలో పాల్గొనిన గాజుల సుకన్య శ్రీనివాస్,తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు.తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*డిండి, జూలై 11, ప్రభాతవార్త,*



దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశానసారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ జరుపుల లక్షి ్మతిరుపతి ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీ నందు ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులకు మంజూరు పత్రంతో పాటు ఇల్లు నిర్మాణంకై భూమి పూజ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటదని, 3 లక్షల నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రైతు భరోసాతో రైతు సంక్షేమం చేపట్టిన ప్రభుత్వం ప్రజా పాలనా ప్రభుత్వం దేవరకొండ నియోజకవర్గం వర్గం అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిండి మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, లాలు, రంగయ్య, చెన్నయ్య, మాగాణి అర్జునయ్య, యువ నాయకుడు బాలకృష్ణ, లోక్య, కృష్ణ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**కట్టంగూర్, జూలై ll, ప్రభాతవార్త,** బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించడంపై కట్టంగూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ మాట్లాడుతూ 2023 సాధారణ ఎన్నికల్లో బీసీలకు స్థానిక ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్సు తెచ్చినందుకు మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించామన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వారికి పార్టీ పరంగా ప్రభుత్వపరంగా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత బిఅర్ఎస్ ప్రభుత్వం బీసీలను ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప వాళ్ళ అభ్యున్నతి కోసం పాటుపడలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మాజీ ఎంపిటిసిలు మాద పద్మా యాదగిరి, ఐతగోని ఝాన్సీ నరసింహగౌడ్, గట్టిగొర్ల సత్తయ్య, మండల కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నరసింహగౌడ్, కొంపెల్లి యాదయ్య గౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, రెడ్డిపల్లి నాగరాజు, ఉట్కూరు శ్రీను, మునుగోటి ఎంకన్న పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులతో దేశాభివృద్ధికి తోడ్పడాలి: ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, జూలై 11:*

విద్యార్థులు ఉన్నత చదువులతో దేశాభివృద్ధికి తోడ్పడాలని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10 లక్షల రూపాయల తన సొంత నిధులతో చేయించిన 150 బెంచిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో తన సొంత ఖర్చులతో



విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, వెంపటి శ్రీనివాస్, గౌని రాజా రమేష్ యాదవ్, జిల్లా విద్యాధికారి దస్రు నాయక్, ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, అధ్యాపకులు శిల్ప, ఆదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సమ్మ మృతికి ఎమ్మెల్యే నివాళి

*హాలియా, ప్రభాతవార్త ,జూలై 11:*

కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అలుగుల బ్రహ్మానంద రెడ్డి చిన్న వెంకటరెడ్డి తల్లి నర్సమ్మ (95) గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మాజీ మంత్రి



జానారెడ్డి వారి నివాసానికి వెళ్లి ఆమె మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో సీనియర్ నాయకులు కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, సిఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి రిక్కల కొండారెడ్డి యడవెల్లి నరేందర్ రెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, పోశం వెంకట్ రెడ్డి మన్నూరు రామచందర్ సజ్జల రఘుపతి రెడ్డి అలుగుల రమణారెడ్డి, ఉడుతూరు కోటిరెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, కోట నాగిరెడ్డి, ఉడుతూరు భాస్కర్ రెడ్డి అలుగుల కృష్ణారెడ్డి పంగ లక్ష ్మణ్ ఉడుతూరి మట్టారెడ్డి కృష్ణమాచారి సజ్జల గోవిందరెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి పిల్లి శ్రీనివాస్ అలుగుల రామాంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*డిండి, జూలై 11, ప్రభాతవార్త,*



2023 సాధారణ ఎన్నికల్లో బీసీలకు స్థానిక ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్సు తెచ్చినందుకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సాయి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున డిండి మండల కేంద్రంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వారికి పార్టీ పరంగా ప్రభుత్వపరంగా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత బిఅర్ఎస్ ప్రభుత్వం బీసీలను ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప వాళ్ళ అభ్యున్నతి కోసం పాటుపడలేదన్నారు. ఈకార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం రాములు, మేకల కాశన్న, బాధమోని శ్రీనివాస్ గౌడ్, నూకం వెంకటేష్, ఏం.ఏ.ఖలీం, ఉమర్ ఖయ్యూమ్, సలీం, పొలం శ్రీనివాసులు, కటికర్ల సాయిబాబు కటికర్ల పర్వతాలు కొంపల్లి వేణుగోపాల్, షబ్బీర్, గొడుగు తిరుపతయ్య, హబీబ్, ఆసిఫ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వీ ఆర్ ఓలు, వీఆర్ఏలు గ్రామ పాలనాధికారుల నిమకానికి దరఖాస్తు చేసుకోవాలి

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై ॥ :** గ్రామ పాలన అధికారుల నియామకానికై ఆసక్తి ఉన్న మాజీ విఆర్వోలు, వీఆర్ఏల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న మాజీ విఆర్ఓలు, వీఆర్ఏలు ఈనెల 16 లోగా గూగుల్ ఫారం లో వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అలాగే భౌతికంగా ఒక కాపీని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. గ్రామ పాలనాధికారులుగా పనిచేసే వారి నియమ, నిబంధనలు, ఇతర వివరాలన్నింటినీ సంబంధిత ప్రభువెబ్ సైట్ లో ఉంచినట్లు వెల్లడించారు.

# కాంగ్రెస్ పాలనలో గాడి తప్పుతున్న సంక్షేమ రంగం

**రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ హాస్టల్, గిరిజన ఆశ్రమ పాఠశాల కు మెస్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయాలి**

**.. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు**




**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై ‖ :** కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో సంక్షేమ సంఘం గాడి తప్పుతుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు ఆరోపించారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గాడిదప్పుతున్న సంక్షేమ రంగం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ వసతి గృహ లో ఉండే విద్యార్థుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. రాష్ట్రంలో గిరిజన హాస్టల్ విద్యార్థులకు మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకునే పేద మధ్య తరగతి విద్యార్థులకు గత నెల డిసెంబర్ నుంచి ఇప్పటివరకు మెస్, కాస్మోటికి చార్జీలు విడుదల చేయకుండా గిరిజన వసతి గృహాలలో విద్యార్థులు కడుపునిండా మూడు పూటల భోజనం ఏవిధంగా చేస్తారో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ , ఎస్టీ , బీసీ సంక్షేమ వసతి గృహాలు వానోస్తే వల వల గాలి వస్తే గల గల అన్న రీతిలో వసతి గృహాల్లో పేద మధ్య తరగతి విద్యార్థులు మగ్గుతున్నారని తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో మరోపక్క ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ గురుకులాల్లో చదువుకునే విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేక అద్దె భవనాలలో చాలీ చాలని ఇరుకీరుకు గదులలో విద్యార్థులు ఉండడం ఎలా అని ప్రశ్నించారు. ఒకపక్క అద్దె భవనాలలో నడుస్తున్న గురుకులాలకు కిరాయిలు చెల్లించలేదని ఇంటి యజమానులు విద్యార్థులను బయటకు వెళ్లగొట్టి తాళాలు ఇస్తున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో దాపరించిందని అన్నారు. గురుకుల రోజు చదువుతున్న విద్యార్థులకు సరిపడా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు ఇప్పటికీ విద్యార్థులకు రానటువంటి పరిస్థితి ఉందని రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లో గురుకుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. గురుకులాలకు సొంత భవనాలు కట్టించకుండా నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ అంటూ అబద్ధపు మాటలతో విద్యార్థులను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి త్వరలోనే మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు అన్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్య మంత్రి ఆయా రంగాలకు సంబంధించిన వసతి గృహాల అధికారులతో మంత్రులు తక్షణమే సమక్ష జరిపించి రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్ లో వసతిగృహాలు గురుకులాలకు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగం విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోతే విద్యార్థులందరిని కూడగట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై బలమైన సమరశీల విద్యార్థి ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ కుర్ర సైదా నాయక్, కోరే రమేష్, కుంచం కావ్య, స్పందన, రవిందర్, బుడిగ వేంకటేష్, మారుపాక కిరణ్, ఎం.ఏ .సైఫ్, జగన్, జగదీష్, రాములు, రాకేష్, ప్రణీత్, న్యూమన్ , పాల్గొన్నారు

# ట్యూషన్ కు వెళ్లిన ఇద్దరు చిన్నారులు మిస్సింగ్

**దేవరకొండ బస్టాండ్ లో ప్రత్యక్షం..**

**మెరుపు వేగంతో స్పందించిన టూటౌన్ పోలీసులు..**

**దేవరకొండలో ప్రత్యక్షమైన చిన్నారులు ..**

**అదుపులోకి తీసుకొని నల్లగొండ పోలీసులకు అప్పగింత**

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై ‖ :** నల్గొండ జిల్లా కేంద్రంలో ఇద్దరి చిన్నారుల మిస్సింగ్ కలకలం సృష్టించింది. ట్యూషన్ కు వెళ్తున్నామని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన పిల్లలు రాత్రి అయినా రాకపోయేసరికి తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మెరుపు వేగంతో స్పందించిన నల్లగొండ జిల్లా పోలీసులు గంటల వ్యవధిలోనే చిన్నారులను గుర్తించి శుక్రవారం పట్టుకున్నారు. సమాచారం ప్రకారం... జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు 9వ తరగతి విద్యార్థులు గురువారం సాయంత్రం ట్యూషన్ కు పోతున్నామని ఇంట్లో నుంచి బయటకు వెళ్లారు. రాత్రి అయ్యే సరికి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు కంగారు పడ్డారు. రాత్రి 9 గంటల వరకు స్నేహితులు, బంధువులకు ఫోన్లు చేసి వాకాబు చేశారు. అయినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో వెంటనే నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన టూ టౌన్ ఎస్ఐ సైదులు వెంటనే సిబ్బందిని అలర్ట్ చేశారు. పిల్లల ఇంటి నుంచి ట్యూషన్ కు వెళ్లే దారుల్లో ఉన్న సీసీ కెమెరాలను జల్లడబట్టారు. ఇద్దరు చిన్నారులు దేవరకొండకు వెళ్లారని నిర్ధారించారు. వెంటనే ఎస్ఐ సైదులు దేవరకొండ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే ఆ పోలీసులు బస్టాండ్లో ఉన్న ఇద్దరు చిన్నారులను అదుపులోకి తీసుకొని నల్లగొండ పోలీసులకు అప్పగించారు. పిల్లలు మిస్సింగ్ అయిన రెండు గంటల్లోనే ట్రేస్ చేసి చిన్నారులను టూ టౌన్ ఎస్ఐ సైదులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఫిర్యాదు అందుకున్న క్షణాల్లోనే స్పందించిన టూ టౌన్ ఎస్ఐ, సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. అయితే పిల్లలు ఎందుకు దేవరకొండ వెళ్లారు.? వాళ్లు ఒక్కరే వెళ్లారా.. ఇంకా ఎవరైనా తీసుకెళ్లారా..? అసలు మిస్సింగ్ కారణం ఏంటి అన్నది తెలియరాలేదు. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## పానగల్ గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం

**భూమి కలిగి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి**

**మండల ఏఈఓ అబ్దుల్ వాసి సత్తార్**

**నల్గొండ రూరల్ మండలం జూలై ‖, ప్రభాతవార్త:** నల్గొండ మండలం పానగల్ క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల్లో భూమి కలిగి ఉన్న ప్రతి రైతు తప్పకుండా ఫార్మర్ రిజిస్టర్ చేయించుకుని ఫార్మర్ ఐడి పొందాలని మండల ఏఈఓ అబ్దుల్ వాసి సత్తార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పానగల్ సెంటర్లో ఫార్మర్ రిజిస్టర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకున్న రైతులకు పిఎం కిసాన్ అమోంట్ గాని, పంటల ఇన్సూరెన్స్ మరియు ఇతర కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అన్నింటికీ అర్హులుగా ఉంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంనకు సంబంధించిన పథకాలైన రైతు భరోసా, రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్టర్ కి ఏ రకమైన సంబంధం లేదన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు ఆధార్ కార్డు, ఆధార్ కార్డు కు లింకు ఉన్న మొబైల్ ఫోన్, పట్టాదారు పాసు బుక్కు తీసుకొని వచ్చి ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోగలరని సూచించారు.



## వంగూరు సోమయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్**

**జూలై ‖ ప్రభాతవార్త తిప్పర్తి**



తిప్పర్తి మండల కేంద్రములోని ఎస్సీ కాలనీకి చెందిన వంగూరి మధుసూదన్ , నవీన్ గార్ల తండ్రి వంగూరి సోమయ్య గారు అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారు జామున మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ..యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం సుధీర్ ..వారి స్వగృహానికి వెళ్లి పార్థివాదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారువారితో మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిములం ప్రశాంత్, కుక్కల రమేష్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ వంగూరి గిరి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, అధిముల సురేష్, కిన్నెర నాగయ్య, ఇంద్రకటి యల్లయ్య, పల్లె జనయ్యా, ఉదరి నవీన్, దేవరకొండ భాను తదితరులు పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు...

# నల్లగొండ వార్త

## లిడ్ క్యాప్‌కు కేటాయించిన భూమిలో అనధికారికంగా ట్రైనింగ్ సెంటర్ శంకుస్థాపన విరమించుకోవాలి

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి**



**నల్గొండ రూరల్ మండలం జూలై ‖, ప్రభాతవార్త:** నల్లగొండ మండలంలోని దండంపల్లి గ్రామంలో సర్వే నం. 154 లోని సుమారు 25 ఎకరాల భూమిని, గతంలో లిడ్ క్యాప్ సంస్థకు కేటాయించారు. దళిత, నిరుపేద యువతకు శిక్షణ ఇవ్వడం, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఈ భూమిలో యంత్ర పరికరాలతో కూడిన శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయబడినది.ప్రస్తుతం, ఈ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా, లిడ్ క్యాప్ అనుమతి లేకుండా, ఓ ట్రైనింగ్ సెంటర్‌కు శంకుస్థాపన కార్యక్రమం జరగడం, దళితుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఇది పూర్తిగా చట్ట విరుద్ధం మరియు సామాజికంగా అన్యాయం చేసే చర్యగా ఉందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ..ఈ భూమి భవిష్యత్తులో కూడా దళితుల అభ్యున్నతికి ఉపయోగపడే స్థలం కావడం వలన, దాన్ని వేరే ప్రయోజనాలకు కేటాయించడం వల్ల ప్రభుత్వానికే తిరిగి లభ్యం కావడం కష్టతరం అవుతుందన్నారు.అటువంటి పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తగు చర్యలు తీసుకోవాలని మేము అభ్యర్థిస్తున్నామని అన్నారు.అనధికారికంగా జరుగుతున్న ట్రైనింగ్ సెంటర్ శంకుస్థాపనను వెంటనే నిలిపివేయాలని,లిడ్ క్యాప్‌కి కేటాయించిన భూమిని అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని,దళితుల అభివృద్ధి కోసం ఈ భూమిని కాపాడాలనే దృఢమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రమాదకరంగా ఉన్న కృష్ణవేణి పాఠశాల బిల్డింగ్ తక్షణమే మార్చాలి

**.. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈఓ కు వినతి**



**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై ‖ :** చిట్యాల పట్టణ కేంద్రంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఒక చోట నుండి ఇంకో చోటికి బిల్డింగ్ ను మార్చి నేషనల్ హైవే 65 కు ఆనుకొని ఉన్న బిల్డింగ్ లో కృష్ణవేణి స్కూల్ నడుపుతూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్ అన్నారు. శుక్రవారం నల్లగొండలో ప్రమాదకరంగా రోడ్డుకు ఉన్న బిల్డింగ్ ని తక్షణమే మార్చాలని జిల్లా విద్యాధికారి వనం బిక్షపతి కి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ ఒక వైపు రోడ్డు విస్తరణ పనులు జరుగుతుంటే అట్లాంటి ప్రమాదకర రోడ్డుకు ఆనుకొని ఉన్న బిల్డింగ్ లో ఇరుకు ఇరుకు గదులలో కృష్ణవేణి పాఠశాల నిర్వహిస్తున్నారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఎటువంటి ప్రమాదాలు జరగక ముందే పాఠశాలను అక్కడనుండి మార్చాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో డివైఎఫ్ఐ నాయకులు కేతరాజు నవీన్, బొడ్డు నర్సింహ, గణేష్, తదితరులు పాల్గొన్నారు

## గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ సాయం

రాజాపేట జూలై 11 ప్రభాతవా ర్త

మండల కేంద్రమైన రాజాపేట లో గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన కొత్త చంద్రయ్యకి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందించారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎర్ర గోకుల కృష్ణ, కొత్త కనకయ్య, గౌటే వెంకటేష్, గౌటే రాజు, కొత్త సత్తయ్య, కొత్త నరసింహ, సత్తి,డప్పు రాజు, నరసయ్య, వరిమడ్ల కనకయ్య, గౌటే కృష్ణ, గౌటే భాస్కర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## మోత్కుపల్లి జన్మదిన వేడుకలు

రాజాపేట, జూలై 11 ప్రభాతవార్త



రాజపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు జన్మదిన వేడుకలలో రాజపేట మండలం నుండి పలువురు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బీర్ల శంకర్, మండలంలోని కాంగ్రెస్ నాయకులు, మోత్కుపల్లి అభిమానులు, ఆప్తులు, కుటుంబ సభ్యులు అధికంగా పాల్గొని శాలువా, పుష్పగుచ్చంతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు స్కూల్ డైరీల పంపిణీ

మోటకొండూర్ జూలై 11 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన కొమ్మారెడ్డి శశిధర్ రెడ్డి కూతురు సాయి తేజస్వి జ్ఞాపకార్థంగా స్కూల్ డైరీలను జిల్లా విద్య అధికారి సత్యనారాయణ చేతుల మీదగా శుక్రవారం విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ మాట్లా డుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ర్యాంకులను సాధించాలని తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సామగ్రిని ఉచితంగా అందించడం ద్వారా విద్యను ప్రోత్సహించవచ్చు అన్నారు అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి, ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ , కొంతం మోహన్ రెడ్డి, ఉప్పలంచి ప్రభాకర్ గుప్తా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## చిన్న కుటుంబం చింతలేని కుటుంబం

మోటకొండూర్ జులై 11 ప్రభాత వార్త



చిన్న కుటుంబం చింతలేని కుటుంబం ఒకరే ముద్దు ఇద్దరు హద్దు అని డాక్టర్ కట్ట విజయ్ అన్నారు శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ కట్ట విజయ్ మాట్లాడుతూ పరిమిత కుటుంబం అపరిమిత ఆనందం, అధిక జనాభా అన ర్థాలకు మూలం, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం, అధిక జనాభా పెరుగుదల మానవ ప్రగతికి అరుగుదల, బిడ్డ బిడ్డకు ఎడం తల్లి బిడ్డకు వరం వంటి నినాదాలతో.. ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు అధిక జనాభా వలన కూడు,గూడు,గుడ్డ, విద్యా ఉద్యోగం వంటి అనేక అంశాలకు ఇబ్బంది పడే అవకాశం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్ర మంలో వైద్య సిబ్బంది హెచ్ ఈ ఓ నరసింహ, సూపర్వైజర్ అంజుమ్, సందీప్, సురేష్, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో యూరియా కొరత లేదు



మునగాల జులై 11 ప్రభాతవార్త

మునగాల మండలంలో యూరియా కొరత లేదని వ్యవసాయ అధికారి. బి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండల రైతులకు సరిపడా యూరియా ఇతర కాంప్లెక్స్ ఎరువులు మండల పరిధిలోని ఆకుపాముల, మునగాల, తాడ్వాయి, కొక్కిరేణి సహకార సంఘాలలో మునగాలలో ప్రైవేట్ దుకాణాలలో మొత్తం కలిపి 7097 బస్తాల యూరియా ప్రస్తుతం అందుబాటులో ఉందన్నారు.ప్రస్తుతం వరి నారుమడి దశలో ఉందని ప్రస్తుతానికి సరిపడా యూరియా మాత్రమే తీసుకోవాల్సిందిగా రైతులకు కోరారు.రైతులు యూరియా విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.రైతులు యూరియాను అధికంగా వాడటం వల్ల భూమి దెబ్బతిని, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం జరిగి, ఆరోగ్య సమస్యలతో పాటు, ముందు ముందు పంట దిగుబడులు కూడా తగ్గే అవకాశం ఉంటుందన్నారు.కావున యూరియాను తక్కువ మోతాదులో పంటలకు ఉపయోగించాలని కోరారు.తొలుత సహకార సంఘాలని ప్రైవేట్ దుకాణాల యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల సిబ్బంది, ప్రైవేట్ దుకాణాల యజమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారికి శాఖంభరి అలంకరణ



మఠంపల్లి, జూలై 11 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో వేంచేసి ఉన్న గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం ఆషాడమాసం సందర్భంగా అమ్మ వారికి దేవాలయ పూజారి గురుస్వామి కంటు వీరయ్య స్వామి వారికి శాఖంబరి అలంకరణ చేయడంజరిగింది.ఈకార్యక్రమానికి కంటు వీరయ్య, రామనర్సమ్మ దంపతుల కుమారుడు కంటు గోపి ముదిరాజ్ అన్నదాన కార్యక్రమానికి ధాతగా వ్యవహారించాడు.ఈకార్యక్రమంలో శ్రీలక్ష్మి ్మ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జిల్లాబోయిన దసరద రామయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజాపేట, జూలై 11 ప్రభాతవార్త

ర్తాజపేట అంబేద్కర్ నగర్ లో ఇటీవల మరణించిన కొత్త చంద్రయ్య కుటుంబ సభ్యులకు జై శ్రీరామ్ ఫౌండేషన్ తరుపున శుక్రవారం 5000 రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్ గౌడ్, దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, దాచేపల్లి శ్రీను, సంగెం మధు, ఎర్రగోకుల వినోద్, చింతల సాయి, వజ్జల భరత్, ఎండి ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

రాజాపేట జూలై 11 ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం బీసీలకు కేబినెట్ లో ఆమోదం తెలిపి ఆర్డినెన్స్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కి పంపి బీసీల పైన చిత్తశుద్ధిని మరోసారి చాటుకున్నారంటూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషికి రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ స్వీట్లు పంపిణీ, బాణసంచా పేల్చిసంబరాలు చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు..

## విరాళంగా బియ్యం అందజేత

నడిగూడెం, జూలై 11, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన పల్లపు నరసమ్మ మృతి చెందడంతో దాత ముందుకు వచ్చి మృతురాలి కుటుంబ సభ్యులకు విరాళంగా బియ్యం శుక్రవారం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు, జయ సీతా రామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వల్లెపు శ్రీనివాస్ 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు జైపాల్, గుంజా మురళి, పల్లపు రాము, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జనాభా నియంత్రణ పై అవగాహన పెంచుకోవాలి


నడిగూడెం, జూలై 11, ప్రభాతవార్త:



ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పరిధిలోని వల్లపురం, సిరిపురం, రామచంద్రా పురం, నారాయణ పురం తదితర గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలు వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ లక్షీ ్మ ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శరీరం ,మనస్సు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరియైన సమయం అని అన్నారు. తల్లి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పిల్లలను కనాలని సూచించారు. బిడ్డకు బిడ్డకు మధ్య వ్యవధి ఉండాలని చెప్పారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. చింతలేని కుటుంబం చిన్న కుటుంబమని గుర్తించాలని సూచించారు. ఎక్కువ మంది పిల్లలు కంటే తల్లికి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకమ్మ, గంగా, మహేష్, ఇందిరా, సుజాత,విజయ, మంజుల,శైలజ,మంగా, పద్మావతి, రాధ, రమాదేవి,ఆశాలు సుజాత, యశోదా తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ చర్యలు

నడిగూడెం, జులై 11, ప్రభాతవార్త:



మండలం లోని క ి రి వి ం ా ల ( గ ా వ ం ం లో శుక్రవారం మోడల్ స్కూల్ హాస్టల్ ఎ ి రి స ి ం ి ప్రాంతాలలో ఆల్ఫా సైఫర్ మెత్రిన్ దోమల మందు స్ప్రే చేయటం తో పాటు గ్రామములో వీధులలో నీరు నిలవ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేశారు . దోమలు వ్యాప్తి చెందకుండా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తగిన చర్యలు తీసుకుంటున్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు. విద్యాసంస్థల్లో దోమల నివారణ మందులను స్ప్రే చేస్తున్నారు. దోమలు పుట్టకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమము లో కోదాడ సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ అమర్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి ,ఆశా వర్కర్ రమణకుమారి, పంచాయతీ కార్యదర్శి ఎం డి అన్వర్ ,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి, వార్డెన్ దేవరమ్మ, హాస్టల్ ఏఎన్ఎం మనీల తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాబినెట్ ఆమోదం పట్ల హర్షం

నడిగూడెం, జూలై 11, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడంతో మాజీ వైస్ ఎంపీపీ, బీసీ సంఘం నాయకుడు బడేటి వెంకటేశ్వర్లు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు ఇచ్చిన హామీ ప్రభుత్వము నిలుపుకుందన్నారు. గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిష త్ ఎన్నికలు త్వరలో జరగనున్నందున బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42!! రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం సంతోషదాయక మన్నారు.ఎన్నికల్లో బీసీలు పోటీ చేసే అవకాశం కలుగుతుందని రాజకీయ పదవులను చేపట్టవచ్చు అన్నారు.అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపి రిజర్వేషన్ బిల్లు ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే బీసీల అభివృద్ధి జరిగిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బీసీల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.

## 42 శాతం పెంపు ఆర్డినెన్స్ పై హర్షం

మిర్యాలగూడ. జూలై 11 (ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే ప్రకారం చేపట్టిన బీసీ కుల గణనలో తేలిన 42!! బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అంత శాతానికి రిజర్వేషన్లు కేటాయించేందుకు ఆర్డినెన్స్ జారీ చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ స్థానికంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోని బీసీలకు రాజకీయంగా మంచి అవకాశాలు కల్పించిందని, దీంతో వారు రాజకీయంగా, ప్రభుత్వ పరంగా ఉన్నత స్థానాలను అధిరోహించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వర్తింపజేసి తమ మాట నిలుపుకోవాలన్నారు. నాయకులు చవ ల వెంకటేశ్వర్లు, గర్దాస్ ప్రభాకర్ తదితరులున్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

.నాగారం జూలై 11 (ప్రభాత వార్త

తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మున్సిపాలిటీ లో ఈ నెల 14 న జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. శాసన సభ్యులు మందుల సామెల్ పరిపాలనలో నియోజక వర్గం సస్య శ్యామలంగా ఉందని అన్నారు. మండలం నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలి అన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన పింగల్ రెడ్డి

బీబీనగర్, జూలై 11 (ప్రభాతవార్త:



మండల కేంద్రంలో హెచ్ఎండిఏ నిధులతో చేపట్టనున్న అవసరమైన సిసి రోడ్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి పరిశీలించి అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, మాజీ ఉప సర్పంచ్ దస్తగిరి, ఒంటం జహంగీర్, మాజీ వార్డ్ సభ్యులు బెండ ప్రవీణ్, సామల వేణు, ఒంటం రఘు, గోరుగంటి నరేష్, మహేష్, రొడ్డ శ్రీనివాస్, నెల్లుట్ల శ్రీశైలం, మంగ లింగేష్, దాతరి రవి, నరసింహారెడ్డి, రాళ్ల బండి వెంకటేష్ ,లోకదాసు ఉప్పలయ్య, పంజాల శ్రీనివాస్ గౌడ్, మంగ అశోక్, పిట్టల శ్రీనివాస్,కాసుల రఘునందన్ గౌడ్, ఎండి మోయిన్, పంజాల సదానంద గౌడ్, పంజాల వేణు గౌడ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం

మాడుగులపల్లి, జూలై 11(ప్రభాత వార్త



మండలంలోని, ఆగమోత్కూర్ గ్రామంలో, తెలంగాణ వన మహోత్సవం లో భాగంగా, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఖర్జూర, ఈత మొక్కలను గౌడ సంఘం సభ్యులతో కలసి నాటిన మిర్యాలగూడ ఎక్సైజ్ సి ఐ మహేశ్వర్ రెడ్డి, కార్యక్రమంలో, గీతసంఘం సొసైటి అధ్యక్షులు భూపతి సైదులు, భూపతి శ్రీనివాస్, సభ్యులు అబ్కారి శాఖ అధికారులు ఎస్ ఐ రవీందర్ గౌడ్, రమణ, ప్రభువరన్, శ్రీనివాస్, నరేష్ కుమార్ మొదలగువారు పాల్గొన్నారు.

## అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం. (ప్రభాతవార్త:

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఖాళీగా ఉన్న రాత్రి కాపలాదారు పోస్ట్ కు 18 ఏళ్ల పైబడి 45 సంవత్సరాల వయసు లోపు వయసు కలిగి పదవ తరగతి అర్హత గల మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ రమావత్ రవి నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కంప సాగర్ ఆదర్శ పాఠశాల వసతి గృహంలో ఖాళీగా ఉన్న కుక్ పోస్ట్ ను భర్తీ చేసేందుకు 1845 వయసు పాటు ఏడవ తరగతి విద్యార్హత గల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయా పోస్టుల్లో అర్హులైన అభ్యర్థులు ఈనెల 16 వరకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్ణీత సమయంలో దరఖాస్తుల సమర్పించాలన్నారు. అదనపు సమాచారం కొరకు తమను సంప్రదించాలన్నారు.



## పారిశుధ్య సిబ్బంది ని ఏర్పాటు చేయాలి

లీం మిర్యాలగూడ. జూలై 11 (ప్రభాతవార్త మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 47వ వార్డు ఇస్లాంపురం డాక్టర్స్ కాలనీ పరిధిలో సరిపడా పారిశుధ్య సిబ్బంది ని నియమించాలని కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి మహ్మద్ అబ్దుల్ అలీమ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కమిషనర్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. వార్డు పరిధిలో ముగ్గురు మహిళా కార్మికులు మాత్రమే ఉన్నారని దీంతో డాక్టర్స్ కాలనీలో పరిశుభ్రత లోపిస్తుందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి సరిపడా పారిశుధ్య కార్మికులను నియమించాలని కమిషనర్ ని కోరారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

రామన్నపేట,జూలై 11 (ప్రభాతవార్త



బీసీల సంక్షేమం కోసం, రాజ్యాధికారం కల్పించడం కోసం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ లో ఆమోదించిన సందర్భంగా శుక్రవారం రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్విరాజ్, వనం చంద్రశేఖర్, ఎండి రెహాన్, జి, ఎండి అక్రం,నాసర్, సుధాకర్,ప్రవీణ్, బొడ్డు సురేందర్ రావు, రమేష్,మహేష్, అబ్రహాం కుమార్,నోముల ప్రవీణ్, అస్లాం, ఇనాయతుల్లా,ప్రసాద్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు




## మాడుగులపల్లి కి మంత్రుల రాక

మాడుగులపల్లి, జూలై 11(ప్రభాతవార్త

మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ భవన నిర్మాణం పూర్తి కావడంతో, శనివారం రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రవాణా శాఖ, బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి, మాడుగులపల్లి లో పూర్తయిన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభోత్సవం అనంతరం, మండల కార్యాలయాల భవన నిర్మాణానికి, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున మండల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా, మండల కాంగ్రెస్ నాయకుడు, మాజీ జెడ్ పి టీ సి పుల్లెం లస్పైదులు తెలిపారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కు వినతిపత్రం అందచేత



మాడుగులపల్లి, జూలై 11(ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో,నిజమైన అర్హులకు, పేదలను గుర్తించ కుండా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వారికీ అనుకూలంగా ఉన్న వారిని ఎంపిక చేశారాని ఆరోపిస్తూ, స్థానిక ఎం పి డీ ఓ తిరుమల స్వామి కి, వినతిపత్రం అందచేసిన,బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు సంబందించిన జాబితను ఇవ్వాలని, నిజమైన లబ్ధిదారులను గుర్తించాకే ఇండ్ల నిర్మాణం చేపట్టే విదంగా చర్యలు తీసుకోవాలని మాట్లాడారు. కార్యక్రమం బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పోకల రాజు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు యాదగిరి రెడ్డి, పగిళ్ల సైదులు, మండల నాయకులు ఖాసీం,గంగాధర్, నాగరాజు తదితరులున్నారు

## విద్యార్థినుల వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

త్రిపురారం. (ప్రభాతవార్త: ప్రస్తుత వానాకాలం సీజన్ లో అంటు వ్యాధులు ప్రబ లే ప్రమాదం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, త్రాగునీటి పై శ్రద్ధ, దోమల నివారణ చేపట్టి విద్యార్థులు వ్యాధుల బా రిన పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని మండల వైద్యాధికారి డాక్టర్ మాలోత్ సంజయ్ అన్నారు. శుక్రవారం స్థానిక గిరిజన మినీ గురుకుల పాఠశాలలో ఆర్ బి ఎస్ కే బృందం ఆధ్వర్యంలో ప్రతి తరగతిలోని విద్యార్థులకు వైద్యారోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. విద్యార్థినిలు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కే. శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.భారతి, వైద్య ఆరోగ్య సూపర్వైజర్ కే కమలమ్మ, ఏఎన్ఎంలు కృష్ణకుమారి లీల తదితరులున్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



హుజూర్ నగర్ టౌన్, జూలై 11, (ప్రభాతవార్త): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత అని హుజూర్ నగర్ మున్సిపల్ కమీషనర్ కే.శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలో మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక రంగస్థల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ కళా బృందంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ నృత్య నాటిక, కళారూపాలు పట్టణంలో ప్రధాన రహా దారిలో పలుచోట్ల ప్రదర్శించారు ఈ కళా ప్రదర్శన ద్వారా ప్లాస్టిక్ వాడ టం వల్ల జరిగే అనర్థాలు పారిశుద్ధం జాగ్రత్తల గూర్చి ప్రజల్లో చైతన్యం కలిగించేలా కళాకారులు అద్భుత ప్రదర్శన చేశా రు.స్థానిక కళాకారులు దొంతగాని సత్యనారా యణ యమధర్మరాజుగా, జొన్నలగడ్డ గోవిందు చిత్రగుప్తునిగా, భద్రాచలం పాపిగా, ములకలపల్లి శ్రీను యమ భటునిగా ప్రదర్శించిన నాటిక ప్రదర్శన ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. అలాగే కార్యక్రమంలో భాగంగా డాన్స్ మాస్టర్ కస్తాల వీరబాబు, మణిదీప్, శ్వేత బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన కళా రూపా లు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా కమీషనర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలు,వ్యాపారస్తులు ప్లాస్టిక్ వాడకుండా పర్యావరణాన్ని కాపాడే దు కు మున్సిపల్ సిబ్బంది తో సహకరించాలని కోరారు.భూమి మీద ప్లాస్టిక్ వస్తువుల వల్ల చాలా అన ర్థాలు, ప్రమాదం పొంచి ఉందన్నారు. భవిష్యత్తు తరాలు మెరుగైన పరిసరా లు ప ర్యావరణం కలిగి ఉండాలంటే మన మంతా ప్లాస్టిక్ ను వాడకుండా స్వీయ నియం త్రణతో ముందుకు సాగాల న్నారు. వర్షాకాలం సీజన్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి అవసర మని లేకుంటే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగా అశోక్, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఉపా ధ్యాయ బృందం, పాల్గొ న్నారు

## విద్యార్థులు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలి



నేరేడుచర్లజూలై 11 ప్రభాతవార్త: విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని నేరేడుచర్ల మహాత్మజ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం నల్లగొండ 31 (టి) ఎన్ సి సి బెటాలియన్ ఆధ్వర్యంలో పాఠశాలలోని 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు దేహధారుడ్య, వైద్య, రాత పరీక్షలు నిర్వహించి 42 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ సి సి లో చేరితే క్రమ శిక్షణతో పాటు సామాజిక బాధ్యత అలవడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీటీఓ గోపాలరావు, ఏటీసీ నాగరాజు, వార్డెన్ సోమయ్య, ఎన్ సి సి ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో గుడుగుంట్ల పాలెం ఆలయ ఆధునీకరణకు 50 లక్షలు మంజూరు

నేరేడుచర్ల జూలై 11 ప్రభాతవార్త: మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పాలకవీడు మండలంలోని గుడుగుంట్ల పాలెం శ్రీ సీతారామాంజనేయ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయం లో ఆధునీకరణ పనులు చేపట్టేందుకు 50 లక్షల రూపాయలు మంజూరైనట్లు పాలకవీడు మాజీ జెడ్ పి టి సి మాలోతు బుజ్జి మోతిలాల్ శుక్రవారం తెలిపారు. కోటి రూపాయల పైచిలుకు వ్యయంతో నిర్మించిన ఈ దేవాలయంలో కొన్ని ఆధునీకరణ పనులు కళ్యాణ మండపం తదితర పనులు చేపట్టాల్సి ఉన్నందున మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకు వెళ్లగా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వగా. ఈ మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ఎస్. వెంకట్రావు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరి చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పాలక వీడు మండల ప్రజల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలి



నేరేడుచర్ల జూలై 11 ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఇంకా అడ్మిషన్ల సంఖ్య పెంచాలని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, సూర్యాపేట డి ఐ ఈ ఓ భాను నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి అధ్యాపకుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇప్పటికే 1500 అడ్మిషన్లు పూర్తి అయినట్లు,ఇంకా అడ్మిషన్ల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. నేరేడుచర్ల కళాశాలలో 122 అడ్మిషన్లు అయ్యాయని ఇంకా అడ్మిషన్లను పెంచాలని సూచించారు. అడ్మిషన్ల సంఖ్య పెంచుటకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. కొందరు పాఠాలు బోధిస్తుంటే మరి కొంతమంది గ్రామాలు సందర్శించి విద్యార్థులను చేర్పించాలన్నారు. ఇప్పటికే చేరిన విద్యార్థుల టీసీలు తెప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. క్రమం తప్పకుండా విద్యార్థులను కళాశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులు హాజరు శాతం ఎక్కువ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, కేలెన్ రావు,ప్రణతి,శ్రీనివాసులు, వెంకన్న,నరేందర్, నరసింహా చారి, గణేషు, అంజయ్య, సునీత, వెన్నెల, ప్రసాదు,వీరు,అపర్ణ వీరేష్ లు పాల్గొన్నారు

## విద్యార్థులలోచదవడం రాయడం సామర్థ్వత పెంచాలి



నేరేడుచర్ల జూలై 11 ప్రభాతవార్త: విద్యార్థిని విద్యార్థులు లో చదవడం రాయడం సామర్థ్వత పెంచాలని నేరేడుచర్ల, గరిడేపల్లి మండల విద్యాధికారులు పుట్టూరు సత్యనారాయణ రెడ్డి, పానుగోతు ఛత్రు నాయక్ లు తెలిపారు. శుక్రవారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన తొలి కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాకలెక్టర్ ఆదేశానుసారం ఆగస్టు 15 వరకు విద్యార్థులకు చదవడంలో రాయడంలో సామర్థ్వత కలిగి ఉండాలనే 45 రోజుల కార్యక్రమం పై ఉపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూనేరేడుచర్ల కాంప్లెక్స్ పరిధి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా పెంచాలని సూచించారు. ఇటీవల పాఠశాల లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచేందుకు కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయు లను సన్మానించారు. అనంతరం అభ్యాసన సామర్థం పెంపొందించేందుకు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలోళ విద్యార్థులకు తెలుగు ఆంగ్లము హిందీ చేతి వ్రాత కాపీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ ఆర్ శ్రీనయ్య పి శ్రీధర్ బి కృష్ణారెడ్డి నేరేడుచర్ల కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరు పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



హుజూర్ నగర్ టౌన్, జూలై 11, (ప్రభాతవార్త): హుజూర్ నగర్ పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ఫణిగిరి గుట్ట ఆదర్శ కాలనీ ఇళ్ళ సాధన కమిటీ అధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సాధన కమిటీ బృందం ఫణిగిరి గుట్ట వద్ద నిర్మిస్తున్న మోడల్ సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన అనంత రం ఎల్క సోమయ్య గౌడ్ మాట్లాడు తూ పట్టణ పేదల సొంతింటి నెరవే ర్చాలనే ఒక గొప్ప సంకల్పంతో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫణిగిరి రామస్వా మి గుట్ట వద్ద 2160 సింగిల్ బెడ్ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టారని కానీ సంకల్పం నెరవేర్చేం దుకు పార్టీలకతీతంగా నిజమైన అర్హుల గుర్తించి ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి మందడి విశాల సభ్యులు ఉప్పతల గోవింద్, షేక్ రహీం, నంది పాటి సైదులు, నకిరికంటి అంజయ్య షేక్ అక్బర్, చల్లా జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## మత్స్య రైతు దినోత్సవం..



నేరేడుచర్ల జూలై 11 ప్రభాతవార్త: నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మత్స్య రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మత్స్య రైతులను కొణతంసైదిరెడ్డి బల్లె బాబ్జి కార్పొరేషన్ చైర్మన్ యామిని వీరయ్య లను ఘనంగా సన్మానించారు అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్య పరిశ్రమ అభివృద్ధికి అనేక సహాయ కార్యక్రమాలు చేపడుతుండగా వ్యక్తిగతంగా తన పొలాన్ని చెరువుగా మలిచి ఈ రంగాన్ని ప్రోత్సహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మత్స్య రైతులను ఆదర్శమని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్బు డిస్ట్రిక్ట్ చైర్మన్ లుబట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి నాగేశ్వరరావు, సభ్యులు తక్కెళ్ళనాగార్జున, చిలక రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త పై అవగాహన ర్యాలీ



నేరేడుచర్ల జూలై 11 ప్రభాతవార్త: నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 39వ శుక్రవారం తడి చెత్త పొడి చెత్త పై అవగాహన ర్యాలీ నిర్వహించారు, స్థానిక 9వ వార్డులోని కో ఆపరేటివ్ బ్యాంక్ ఏరియా యందు డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు ,మురుగు కాల్వలు పూడికలు తీయించారు,పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారుల కు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు, నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించారు ,పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు, మురుగు కాల్వల వెంట గడ్డి పెరుగకుండా గడ్డి మందు స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పిలు , ప్రజా ప్రతినిధులు, సమభావన సభ్యులు, వార్డుప్రజలు పాల్గొన్నారు

## దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్ మేళా



హుజూర్ నగర్ టౌన్, జూలై 11, (ప్రభాతవార్త : వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు ఉచిత బస్ పా సులను అసిస్టెంట్ డిపో మేనేజర్ నాగశ్రీ శుక్రవారం అందించారు. స్థానిక పాత బస్టాండ్ లో కోదాడ బస్ డిపో వారి ఆధ్వర్యంలో దివ్యాంగుల బస్సు పాసుల కో సం ప్రత్యేక క్యాంపు నిర్వహించి అర్హులైన దివ్యాంగులకు బస్ పా సులు అందించా రు. అసి స్టెంట్ డిపో మేనేజర్ నాగశ్రీ మాట్లాడుతూ కోదాడ ఆర్టీసీ బస్ డిపోలో ప్రత్యేక ప్యాకేజీ టూర్ పేరు తో ఆర్టీసీ బస్సులు నడుపుతున్నామని తెలిపారు ఆంధ్ర రాష్ట్ర ప్రాంతమైన దాచేపల్లి కి హుజూర్ నగర్ పట్టణం వయా మట్టపల్లి మీదు గా ప్రత్యేక బస్సులు నడుపుతు న్నామని ఈ సౌకర్యాన్ని ప్రయా ణికులు వినియోగించుకోవాలని తెలిపారు. ఆర్టీసీ అందిస్తున్న సేవల పై ప్రత్యేక కరపత్రాన్ని ముద్రించి కార్యక్రమంలో భాగం గా పట్టణ ప్రజలకు, ప్రయాణికు లకు పంపిణీ చేసారు. ఈ కార్య క్రమం లో హుజూర్నగర్ పట్టణ దివ్యాంగు ల సంక్షేమ సంఘం గౌరవ సలహా దారులు ఆకుల రాము, అధ్యక్షులు మన్నెం. వీరాంజ నేయులు నాయకులు ఆసోజు శీను, వల్లె పు రామకృ ష్ణ, ఆర్టీసీ సిబ్బంది షేక్ అబ్దుల్ మధు ఇతర దివ్యాంగ సోదరు లు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలలో బిజెపిదే విజయం



యాదగిరిగుట్ట, జూలై 11 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట బిజెపి మండల పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం శక్తి కేంద్రం ఇంచార్జ్ ఏలూరి సత్యనారాయణ ఆద్వర్యంలో మహబూబ్ పేట, మర్రిగూడెం, చొల్లేరు, ఎంపీటీసీ పరిధిలో మోదీ ప్రభుత్వ 11 సంవత్సరాల అభివృద్ధి పథకాలు వివరిస్తూ ఇంటింటికి కరపత్రాల పంపిణీ చేశారు. రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటిపల్లి సత్యనారాయణ, గంధమల్ల మహేష్, దేవరకొండ నారాయణ, చింతల సునీత, దొమ్మాట రాజు, చింతలశ్యామ్, అంగడి స్వామి, కొక్కలకొండరాజు,వెంకటేష్ రాజు పాల్గొన్నారు.

## మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

యాదగిరిగుట్ట, జులై 11 ప్రభాత వార్త



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ నిర్ణయించడం పట్ల శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొని సిఎమ్ రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కెర్లమల్లేష్, ఎరుకల హేమేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బందారపు బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దూరం నుండి కూడా భక్తులు దర్శించుకునేలా ప్రత్యేకంగా శంకు చక్ర నామాల పునరుద్ధరణ

యాదగిరిగుట్ట, జులై 11 ప్రభాత వార్త

యాదగిరిగుట్ట దేవస్థానంలో గతంలో ఉన్న శంకు చక్ర నామములను పునరుద్ధరణ చేస్తూ శుక్రవారం సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. భక్తులు దూరం నుంచి తిలకించే విధముగా శ్రీ స్వామి వారిని స్మరించుకొనుటకు అనుకూలంగా గతంలో ఏర్పాటు చేసిన మాదిరిగా కొండపైన ప్రసాద విక్రయం పై భాగంలో ఏర్పాటు చేయుటకు ఆలయ ఈఓ వెంకట్రావు, ప్రధాన అర్చకులు నల్లంతిగల్ లక్ష్మీ నరసింహా చార్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,దేవాదాయ శాఖ స్థపతి, నరసింహా మూర్తి అనువంశిక ధర్మకర్త వారితో సమావేశం ఏర్పాటు చేసి చర్చించి నిర్ణయం తీసుకున్నారు. శంకు చక్ర నామాలను పునరుద్ధరణ చేయుటకు నిర్ణయం తీసుకున్నారు.

## అంధులుగా ప్రవర్తిస్తున్న టిఆర్ఎస్ నాయకులు

రాజాపేట జూలై 11 ప్రభాతవార్త

రాజపేట మండలంలో ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సేవా కార్యక్రమాలను టిఆర్ఎస్ నాయకులు కళ్ళుండి చూడలేకపోతున్నారని బాధాకరమని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన రాజపేటలో విలేకరులతో మాట్లాడారు. రాజపేట మండలంలో ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నెల వేతనం పేద ప్రజలకే అంకితం అని ప్రతి నెల ఎంతోమంది పేదల కుటుంబాలకు పెళ్లిళ్లకు, హాస్పటల్ కు అంబులెన్స్ ద్వారా సేవ, ఇటీవల వాసలమర్రి లో ఆకుల ఆగవ్వకు బహిరంగంగా వేదిక పై లక్ష రూపాయలు ఇల్లు నిర్మాణం కొరకు ఇచ్చింది టిఆర్ఎస్ నాయకులకు కనబడతలేదా అని ప్రశ్నించాడు. టిఆర్ఎస్ నాయకులకు నెల జీతం లెక్క చెప్పవలసిన అవసరం లేదని పదేళ్లు అన్యాయం చేసి బీర్ల ఐలయ్య నివిమర్శించే స్థాయి తెలంగాణలో బి ఆర్ ఎస్ నాయకులకు ఎవరికి లేదన్నారు. ఎమ్మెల్యే జోలికి వస్తే ఖబర్దార్ అంటూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా

## గంధ మల్ల రిజర్వాయర్ సర్వే పనులు ప్రారంభం



తుర్కపల్లి ,జూలై 11 ప్రభాత వార్త

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో రిజర్వాయర్ సర్వే పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వే పనులను తహసిల్దార్ దేశ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్కు కావలసిన 1000 ఎకరాలకు ఒక్క ఎకరానికి 24 లక్షల 50 వేల రూపాయల పరిహారాన్ని రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ ప్రాజెక్టు నిర్మాణం కోసం సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సేవలో మాజీమంత్రి మోత్కుపల్లి

యాదగిరిగుట్ట, జూలై 11 ప్రభాత వార్త

మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింలు తన జన్మదినం సందర్భంగా



శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు, ఆప్తులతో కలసి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏడాది ఆనవాయితీగా స్వామి వారి దర్శనం చేసుకుని మోత్కూపల్లి నర్సింలు ఈసారి కూడా శ్రీ స్వామివారి చెంత జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రధానాలయ ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర, సువర్ణ పుష్పార్చన పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి వేద ఆశీర్వచన మంటపంలో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 30 సంవత్సరాలు ఆలేరు ఎమ్మెల్యే గా గెలిచి ప్రజలకు సేవలు అందించే భాగ్యం కల్పించినట్లు తెలిపారు. సహకరించిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదములు చెబుతూ తన జీవితం మొత్తం అంకితం చేస్తానని అన్నారు. బ్రతికినంత కాలం ఆలేరు ప్రజలను గుర్తుంచుకుంటానన్నారు. ఎస్సి ఎస్టీ వర్గీకరణ కొరకు స్పందించిన మొదటి వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ప్రశాంశించారు.. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బీర్ల శంకర్, . హేమేందర్ గౌడ్, బందరపు బిక్షపతి,కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభిమానుల మధ్య మోత్కుపల్లి జన్మదిన వేడుకలు

యాదగిరిగుట్ట, జూలై 11 ప్రభాతవార్త



మాజీమంత్రి ఖిమోత్కుపల్లి నర్సింహులు శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్టలోని సన్నిధి హోటల్ లో అభిమానులు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకుల మధ్య వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసిన మాజీ మంత్రి మోత్కుపల్లి అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆలేరు ప్రజల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆలేరు నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు మోత్కుపల్లి అభిమానులు జన్మదిన వేడుకల్లో భారీ ఎత్తున పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మోత్కుపల్లి నర్సింలు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## యాదగిరి గుట్ట వార్త



## యాదగిరిగుట్టలో మాజీ మంత్రి మోత్కూపల్లి జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట జూలై 11 ప్రభాత వార్త

య్యాదగిరిగుట్టలో నారసింహుడి సేవలో ఖిమోత్కుపల్లి నర్సింహులు తన పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రధానాలయ ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు చేసిన మోత్కుపల్లిఅనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 30 సంవత్సరాలు ఆలేరు ఎమ్మెల్యే గా చేసినందుకు నాకు సహకరించిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదములు అని నా జీవితం మొత్తం అంకితం చేస్తా అని అన్నారు ఎస్సి ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు పనిచేసిన వ్యక్తిని బ్రతికినంత కాలం ఆలేరు బ్రజలకు అంకితం అని అన్నారు ఎస్సి ఎస్టీ వర్గీకరణ కొరకు స్పందించిన మొదటి వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ప్రశాంశించారు.. ఈ కార్యక్రమం లో ఆలేరు నియోజకవర్గ నాయకులు బీర్ల శంకర్ . హేమేందర్ గౌడ్,బందరపు బిక్షపతి,కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా వ్యాస పూర్ణిమ



తుర్కపల్లి ,జూలై 11 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వ్యాస పూర్ణిమ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేకల శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో నిష్టాతులైన గురువులను, కళాకారులను, కులవృత్తి కళాకారులను, గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందని వాళ్ల సేవలు ఈ సమాజం ఎప్పటికీ అవసరమని అన్నారు ఉపాధ్యాయులు పోరెడ్డి మాధవి లత, సుంకరి శివమణి, పండితులు ప్రేమ్ కిషోర్ పాండే, అన్నోజు సిద్ధి రామచారి, వడ్రంగి కూరెళ్ల గురువాచారి ,దర్జీ ఆదిమూల వీరస్వామి, కార్వింగ్ తిప్పారం నాగేష్, స్వర్ణకారులు బ్రహ్మాచారి, గాయకులు కళాశికం జగదీష్, కూరెళ్ళ సందీప్ చారి, డప్పు కళాకారులు ఎల్లయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోకొండ లక్ష్మీనారాయణ గౌడ్, ఆకుల రమేష్, చాంద్ పాషా, డొంకెన రాజు, జక్కుల వెంకటేష్ ,ఏడుముల ఆంజనేయులు, బినారం కనకయ్య, చిలుకూరు రమేష్, పాముల రామచంద్రం, గోర్ల రామచంద్రం, మేకల పాండు, తాడికొండ నరసింహులు, పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

తుర్కపల్లి, జూలై 11 ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో ఎన్. శోభారాణి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి నర్సరీని ,ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు. అనంతరం ఫ్రైడే డ్రై డే సందర్భంగా ములకలపల్లి గ్రామాన్ని సందర్శించి ఎస్టీ గురుకుల పాఠశాలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ పాల్గొన్నారు

# మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డిని పరామర్శించిన మంత్రులు

*తుంగతుర్త. జూలై 11. ప్రభాతవార్త:*

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గత కొంతకాలంగా అస్వస్థతగా ఉండడంతో తుంగతుర్తి లోని ఆయన నివాసంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ శుక్రవారం పరామర్శించారు .ఈ సందర్భంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఆరోగ్య గురించి ఆయన కుమారుడు ఎఐసిసి మెంబర్ రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. సుమారు ఐదు దశాబ్దాల కు పైగా తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అప్రతిహతంగా నడిపించి నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా, రాష్ట్రంలో దామోదర్ రెడ్డి పేరే బ్రాండ్ గా కొనసాగడం గమనార్హం. అనారోగ్యంతో బాధపడుతున్న దామోదర్ రెడ్డిని



ఇప్పటికే రాష్ట్ర మంత్రులు పలువురు ఎమ్మెల్యేలు ఎంపీలు అనునిత్యం పరామర్శిస్తూ తుంగతుర్తి రావడం జరుగుతుంది . త్వరలోనే మాజీ మంత్రి దామోదర్ రెడ్డి కొడుకుని మళ్లీ ప్రజాసేవకు వస్తారని ఆశాభావం రాష్ట్ర మంత్రులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ గుడిపాటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

*మిర్యాలగూడ. జులై 11 ప్రభాతవార్త*



పి ఆర్ టి యు తోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం సాధ్యమని మండల శాఖ అధ్యక్షులు మునగాల రామిరెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు సభ్యత్వాలు అందించి మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ముందంజలో ఉంటుం దన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, కందిమల్ల వెంకట్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి అనుముల సైదిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ్మ,జిల్లా బాధ్యులు సైదిరెడ్డి. మచ్చ రఘు, ఫిరోజ్ ,శ్రీనివాస్, జానయ్య, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఘనంగా వరల్డ్ పాపులేషన్ డే

*తిరుమలగిరి జూలై 11 ప్రభాతవార్త.*



లయన్స్ క్లబ్ అఫ్ తిరుమలగిరి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు లయన్ డాముర‌ళీధర్ అధ్యక్షన శుక్రవారం నాడు వరల్డ్ పాపులేషన్ డే సందర్బంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు లయన్ డా:మురళీధర్ అవగాహనా సదస్సు నిర్వహించారు అనంతరం మార్కెట్లో పనిచేసే అమాలీలకు పండ్లు 19 చేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ సెక్రటరీ డా :రమేష్ నాయక్ లయన్,క్లబ్ ట్రెజరర్ బి. సుందర్ , లయన్ గిరి గౌడ్ , లయన్ బుక్క శ్రీనివాస్ , వెంకన్న, సుధాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్దారులను వికలాంగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*రామన్నపేట, జూలై 11 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన మొదటి నెల డిసెంబర్ నుంచే అన్ని రకాల ఆసరా పింఛన్దారులకు 2016 రూపాయల నుండి 4000 వేలు పెంచుతామని ,దివ్యాంగులకు ఇచ్చే 4016 పింఛను 6000 పెంచుతామని, ఒక కుటుంబంలో వృద్ధాప్య పించెను ఒక్కరికే కాకుండా భార్యాభర్తలకు ఇద్దరికీ ఇస్తామని అలాగే వివిధ రకాల వ్యాధిగ్రస్తులు అందరికీ పింఛన్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి అబద్ధపు హామీలతో అధికారం చేపట్టారని ఆయన శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఒక్క పించను పెంచి ఇచ్చింది లేదని, లేదా కొత్త పెన్షన్ సాంక్షన్ చేసింది లేదని, అలాగే భర్తలు చనిపోయిన మహిళలు నెలలకొద్దీ వితంతు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.అలాగే అన్ని రకాల పింఛన్దారులకు తక్షణమే కొత్త పింఛన్లు సాంక్షన్ చేసి పింఛన్దారులకు ఎన్నికల సమయంలో ఏ హామీలు అయితే ఇచ్చిందో అవన్నీ నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు చారిత్రక ముందడుగు

*బీబీనగర్, జూలై 11 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక ఎన్నికల్లో చారిత్రక ముందడుగు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ లు అన్నారు. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, మీరు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మరోసారి దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా చరిత్రలో నిలిచినట్టు, ఇప్పుడు బిసి రిజర్వేషన్లను పెద్ద ఎత్తున అమలు చేసిన ఘనతను కూడా ప్రభుత్వం అందుకోబోతుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. జనాభా ప్రాతిపదికన వెనుకబడిన వర్గాలకు సముచిత హక్కులు ఇవ్వాలన్న రాహుల్ గాంధీ సూచన, భారత్ జోడో యాత్రలో వచ్చిన డిమాండ్ కి నెరవేరే దిశగా ఇది పెద్ద అడుగుగా నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవి సింగ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, సీనియర్ నాయకులు టంటం జహంగీర్, రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి, అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ సోమశివ, పట్టణ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మోత్కుపల్లి జన్మదిన వేడుకలు



*ఆత్మకూరు(ఎం), జూలై 11 ప్రభాతవార్త:*

యాదగిరిగుట్టలో శుక్రవారం మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహులు జన్మదినం సందర్భంగా ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, రైతు నాయకులు మామిడి అంజిరెడ్డి కేక్ కట్ చేసి మోత్కుపల్లికి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా అభిమాన ులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటికి చేరుకొని పూలమాలలు, పుష్పగుచ్చాలతో మోత్కుపల్లి నర్సింహులుకు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు.

## సూర్యాపేట వార్త



# ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలి

*నాగారం జూలై 11 ప్రభాతవార్త*



ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూర్యాపేట జాయింట్ కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో బి ఎల్ ఓ ల శిక్షణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ నమోదు ప్రక్రియను బి ఎల్ ఓ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ హరి కిషోర్ శర్మ రెవిన్యూ సిబ్బంది బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

*తుంగతుర్తి . జులై 11.ప్రభాతవార్త*



వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని జిల్లా అదరపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బూతు లెవల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం పట్ల ఓటర్లు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకుంటారని తెలిపారు . బూతులెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగిన వారిని ఓటర్లు గా నమోదు చేయడంతో పాటు మృతి చెందిన వారి పేర్లను విధిగా తొలగించాలని అన్నారు. ఓటర్ నమోదులో బి ఎల్ ఓ లు నిరక్ష ్యం చేయకూడదని అన్నారు .బి ఎల్ ఓ లు ఓటర్ జాబితాను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం ,శిక్షకుడు భాస్కర్ , బిఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణ పాటించాలి

*తుంగతుర్తి . జులై 11..ప్రభాతవార్త*

శుక్రవారం మండల పరిధిలోని వెంపటి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపల్లి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ ప్రజలకు జనాభా నియంత్రణ, కుటుంబ సంకల్పం ,తల్లి!! శిశువు ఆరోగ్య పరిరక్షణ ,వంటి విషయాలపై అవగాహన కల్పించారు.ప్రజలందరూ కుటుంబ సంకల్ప విధానాలను స్వీకరించి, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ విజయ్ కుమార్, మోనిక, ఫౌజియ,ఆరోగ్య విస్తరణాధికారి తాడూరి వెంకన్న గారు, కి. రవి కుమార్ గారు, పి హెచ్ ఎన్ టీకేఆర్ లక్ష్మి ్మ గారు, ఫార్మసిస్ట్ శోభారాణి, ఎల్ డి సి శాంసన్, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, యాదగిరి, నరసింహాచారి ,నవీన్ కుమార్, ఏఎన్ఎం లు రజిత, నాగలక్ష్మి ్మ, నాగమణి, మణి, రూప, శైలజ, వెంకట్, ఆకారపు భాస్కర్ మరియు ఆశా కార్యకర్తలు పద్మ, తదితరులు పాల్గొన్నారు.



## ఎంజీయూ ఫ్యాకల్టీ ఆధ్వర్యంలో వనమహోత్సవం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 11

సామాజిక ఉద్యమంలో భాగంగా వనమహోత్సవం ఎంజియూ విసి ప్రొఫెసర్. ఖాజా ఆల్తాఫ్ హుస్సేన్. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవాన్ని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం, సమన్వయకర్త డాక్టర్. మద్దిలేటి పసుపుల ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ప్రతిరోజు యూనివర్శిటీలో ఉండే ప్రతి విభాగం నుంచి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా శుక్రవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ అధ్యాపకులు మామిడి తోటలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధ్యాపకులను వనమహోత్సవంలో భాగస్వాములు అయినందుకు అభినందిస్తూ ఇక ముందు కూడా ప్రతి ఒక్క అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కూడా తమ వంతు బాధ్యతగా సామాజిక ఉద్యమంలో వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని పచ్చదనానికి మారుపేరుగా తీర్చిదిద్దాలని ఉపకులపతి ప్రొఫెసర్.ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ,రిజిస్ట్రార్ అల్వాల రవి , ఇన్ఫ్రాస్ట్రక్చర్




డైరెక్టర్ ఆకుల రవి సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. రామచంద్రు,డా. సిహెచ్ రమేష్,డా. బిక్షమయ్య,డా.శేఖర్, డా. స్వామి తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో విద్యాబోధన చేయాలి

మేళ్లచెరువు జూలై 11 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం జరిగిన ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటండ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేరీతిలో నాణ్యమైన విద్యాబోధన చేసి విద్యార్థులను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరా రు. 1, 2 తరగతుల విద్యార్థులకు 100 వరకు సంఖ్య నెంబర్లు గుర్తించడం, వాటిని ఉపయోగించి కొన్ని సంఖ్యలను వ్రాయడం, కూడికలు, తీసివేతలు చేయగలిగే సామర్థ్యం ఉండే విధంగా నేర్పించాలని కోరారు. 3, 4, 5 తరగతుల విద్యార్థులు ధారాళంగా చదవడం, వ్రాయడం, చతుర్విధ ప్రక్రియలను చేయగలిగే విధంగా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆగష్టు 15 నాటికి విద్యార్థులంతా సంపూర్ణంగా, మంచిగా చదివేలా చూడాలని అన్నారు. ఎఫ్ఎల్ఎన్‌లో భా గంగా నిర్వహించిన బేస్‌లైన్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యా సామర్థ్యాల అంచనాలతో విద్యార్థులను గ్రూపులుగా చేసి మంచి విద్యా, మంచి మార్కులు రాబట్టాలని కోరారు. విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో భూక్య రాములునాయక్,ఉపేందర్,జయంత్, బ్రహ్మాచారి,శ్రీ లక్ష్మి,రమేష్,వీరయ్య,నాగరాజు,శ్రీనివాసరావు,కోటేశ్వరరావు,షమీనా,షరీఫ్,మాన్‌సింగ్,బాలయ్య,నర్సింహారెడ్డి,పుల్లయ్య,వీరయ్య,వీరస్వామితోపాటు అన్ని గ్రామాల ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,డీఆర్‌పిలు,ఆర్‌పిలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యలో నాణ్యత ప్రమాణాలు పెరగాలి

**- ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్**

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 11

భవిష్యత్తుకు పునాది డిగ్రీ అయినందున ఉపాధి అవకాశాలు సైతం డిగ్రీతో సాధ్యమవుతుంది కావున డిగ్రీ బోధనలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లతో జరిగిన సమావేశంలో ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పునరుద్ఘాటించారు. ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో దోస్త్ అనంతరం డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు, సిలబస్, వంటి అంశాలపై చర్చించారు.20 కన్నా తక్కువ అడ్మిషన్లు ఉన్న కోర్సులను వేరే విద్యాలయాలకు బదిలీ చేయాలని సూచించారు.ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రతి డిగ్రీ కళాశాల ఒక గ్రామాన్ని దత్తత చేసుకొని సామాజిక అంశాలపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.ప్రతి కళాశాలలో విద్యార్థులకు



అవసరమైన సదుపాయాలతో పాటు,75 శాతం హాజరును తప్పనిసరిగా చేస్తూ బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి , ఆడిట్ సెల్ డైరెక్టర్ వై ప్రశాంతి, డిప్యూటీ డైరెక్టర్ డా ఎం జయంతి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్లు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన చిరుమర్తి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 11



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన కోమటిరెడ్డి కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.శుక్రవారం ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపి వారిని పరామర్శించారు.నివాళులు అర్పించిన వారిలో చిరుమర్తి యాదయ్య తదితర నాయకులు గ్రామస్థులు ఉన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి

**నివాళులు అర్పించిన పలువురు నాయకులు**

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 11



తన సొంత మండలం స్వగ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన కోమటిరెడ్డి కృష్ణారెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందగా బాధతప్త హృదయంతో తమ సంబంధీకుల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.శుక్రవారం గ్రామానికి చేరుకుని సోదరుడు కోమటిరెడ్డి మోహన్ రెడ్డితో కలిసి కృష్ణారెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం కృష్ణారెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం వారంతా కృష్ణారెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.కార్యక్రమాలు పూర్తయ్యేంత వరకు అక్కడే ఉండి పర్యవేక్షించారు.నివాళులు అర్పించిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,బండ సాగర్ రెడ్డి,వడ్డె భూపాల్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, పన్నాల యాదగిరి రెడ్డి, మండల నాయకులు, గ్రామస్థులు, వివిధ గ్రామాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఆత్మకూరు(ఎం), జూలై 11 ప్రభాతవార్త:

మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు నిమ్మ శేఖర్ రెడ్డి తల్లి సులోచన 10 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, శుక్రవారం దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వారి అభిషేకములు, గరుడ ప్రసాదముల పంపిణీ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 11

మండలంలోని షాపల్లి గ్రామంలో కొలువై ఉన్న స్వయంభువు శ్రీశ్రీ కమలాద్రి లక్ష్మీ నరసింహ్మ స్వామి దేవాలయంలో శుక్రవారం సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు.అత్యంత మహిమాన్వితమైన గరుడ ప్రసాదాన్ని ఆరుగురు దంపతులు స్వామివారి అభిషేకంలో పాల్గొని స్వీకరించారు.వారికి వారి కుటుంబానికి లక్ష్మీ నరసింహ స్వామి కృప కటాక్షములు కలగాలని స్వామివారిని ప్రార్థించారు ఆలయ ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యులు.వచ్చే వారం అభిషేకంలో పాల్గొని గరుడ ప్రసాదాన్ని స్వీకరించాలని కోరుకునే వారు ప్రధానార్చకులను 98 66 67 22 74 నంబర్‌పై సంప్రదించాలని కోరారు.

## మైసమ్మ ఆలయంలో శాలివాహనుల బోనాల వేడుకలు

చౌటుప్పల్, జూలై 11 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో హైదరాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారి పక్కనే వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో శుక్రవారం మల్కాపురం గ్రామానికి చెందిన శాలివాహనులు మొదటి బోనాల మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. మొదటి బోనంగా శాలివాహనులు బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో శాలివాహణ సంఘం అధ్యక్షులు వెంకటేష్, మల్కాజిగిరి బాబు, మాజీ ఉప సర్పంచు మల్కాగిజి కృష్ణ, గంగాపురం కృష్ణ, మల్లేశం తదితరులున్నారు.



# ఎమ్మెస్సీ జియాలజీతో భవిష్యత్తుకు భరోసా ఏ బిఎస్సి డిగ్రీ అయినా అర్హులే

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 11

సిపిజెట్ 2025 ద్వారా అడ్మిషన్లు ఎమ్మెస్సీ జియాలజీ చేయాలంటే బీఎస్సీలో జియాలజీ, బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ వంటి సంబంధిత సబ్జెక్టును చదివి ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా ఓయూ నిర్వహించే సిపిగెట్ 2025 ద్వారా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం లో ఎమ్మెస్సీ జియాలజీ కోర్సులో ప్రవేశం పొందవచ్చు. ఎంజీ యూనివర్సిటీ జియాలజీ విభాగం 2011లో 20 సీట్లతో ప్రారంభమై, ప్రస్తుతానికి 40 సీట్లు కలిగి ఉంది. ఇప్పటివరకు వందలాది మంది విద్యార్థులు కోర్సు పూర్తి చేసి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో విజయవంతమైన ఉద్యోగాలు సాధిస్తున్నారు. సిపిజిఇటి 2025 చివరి తేదీ జూలై 17, 2025. ఆసక్తి కలిగిన విద్యార్థులు నేరుగా ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవచ్చు.ఎంజీ యూనివర్సిటీలో అత్యాధునిక ల్యాబ్స్, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులు. ఇప్పటివరకు కోర్సు పూర్తి చేసిన వారిలో 150 మందికి పైగా స్థిరమైన ఉద్యోగాల్లో ఉన్నారని విభాగాధికారులు తెలిపారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్రత్యేకతలు 240 ఎకరాల హరిత వాతావరణం, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ తరగతులు,ప్రతి సెమిస్టర్ లో ఫీల్డ్ ట్రైనింగ్, జాతీయ స్థాయిలో సంస్థలతో ఎంవోలు అంటే అనుసంధానం, ఉద్యోగ అవకాశాలపై ప్లేస్మెంట్ డ్రైవ్ ఉన్నది. విద్యార్థి కేంద్రీకృత బోధనతో ప్రతి ఒక్కరిపై శ్రద్ధ చదువుతోపాటు క్రీడలు, పరిశోధన అంశాల్లో రాణించే ప్రత్యేక శిక్షణ , పరిసరాల అవసరాలకు అనుగుణంగా కోర్సు రూపకల్పన నిపుణులైన అధ్యాపకులు నిత్యం విద్యార్థులపై శ్రద్ధ ,కోర్సులో భాగంగా ప్రతి సెమిస్టర్లో ఫీల్డ్ ట్రైనింగ్ తో పాటు అవగాహన, తరగతి బోధనలతో పాటు స్వయం పరిశీలనతో ప్రాక్టికల్ నిర్వహణతో విద్యార్థుల్లో అనుభవ సామర్థం పెంచుతారు.నల్లగొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ జియాలజీ ఉన్నది,ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి పర్యావేక్షణ,సహకారంతో ఎంఎస్సీ విద్యార్థులకు ఆధునిక ల్యాబ్ అందుబాటులో ఉంచి తరగతి గదిలో విద్య ప్రాక్టికల్ అందిస్తున్నారు.భూగర్భ పరిస్థితులను అధ్యయనం చేయటానికి యూనివర్సిటీలో 240 ఎకరాల భూమిలో పరిశోధనలు చేస్తారు, ప్రాక్టికల్స్




చేయిస్తారు. అంతేకాకుండా విద్యార్థులకు పాఠ్యాంశాలు ఫీల్డ్ ట్రిప్స్ ప్రాక్టికల్ చేయిస్తూ పరిశోధనలో రాణించేలాగా శిక్షణ అందిస్తున్నారు. యూజీసీ నెట్, సిఎస్ఐఆర్ ,నెట్ ,జేఆర్ఎఫ్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్, పిహెచ్డి అర్హత సాధించేలాగా ప్రత్యేక శిక్షణని ఇస్తున్నారు. ఉద్యోగావకాశాలు- కేంద్ర ప్రభుత్వ రంగాలు: జిఎస్ఐ, సిఎస్ఐఆ ర్-ఎన్‌జిఆ ర్ఐ,ఓఎన్‌జిసి,సిజిడబ్ల్యుబి,ఐబిఎం,ఎన్ఎమ్‌డిసి, ఇస్రో, ఎన్ఆర్ఎస్‌సి, ఎమ్ఈసిఎల్, ఎస్‌సిసిఎల్, ఎన్‌హెచ్‌పిసి,ఎన్ఎల్‌సి మరియు ఆయిల్ ఇండియా లిమిటెడ్ తదితర సంస్థలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నవి.వీటితోపాటు ఓఎన్‌జిసి స్కాలర్‌షిప్ కూడా మెరిట్ స్టూడెంట్స్‌కి రెండు సంవత్సరాలకి 96,000/ అందిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు: మైన్స్ అండ్ జియాలజీ డిపార్ట్మెంట్,గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ టిజిపిఎస్‌సి ద్వారా రాయల్టీ ఇన్స్పెక్టర్, టెక్నికల్ అసిస్టెంట్, హైడ్రోజియాలజిస్ట్ లాంటి ఉద్యోగాలు.ప్రైవేట్ రంగం: మల్టీ నేషనల్ మైనింగ్ కంపెనీలు, ఐటీ సంస్థల్లో జిఐఎస్ అనలిస్ట్, గ్రౌండ్ వాటర్ కన్సల్టెంట్ పర్యావరణ సంస్థలు మొదలైనవి. విద్య మరియు పరిశోధన: సిఎస్ఐఆర్ ల్యాబ్స్, సెంట్రల్ యూనివర్సిటీలు, డిగ్రీ/పోస్ట్‌గ్రాడ్యుయేట్ కళాశాలల్లో అధ్యాపకులు. యుజిసి జెఆర్ఎఫ్,నెట్,ఎస్ఆర్ఎఫ్, పిహెచ్డీ అవకాశాలు. జీతాలు :-

జియాలజీ కోర్సు పూర్తిచేసిన వారికి ప్రారంభ వార్షిక జీతం రూ.3.5 లక్షల నుండి రూ. 12 లక్షల వరకు ఉంటుంది. అనుభవం పెరిగే కొద్దీ రూ. 15 లక్షల వరకు పెరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో నెలకు రూ. 40,000 – రూ. 2,00,000 వరకు జీతాలు లభిస్తాయి.

# ఆదర్శమైన అన్నదానం

నార్కట్ పల్లి, ప్రభాతవార్త జూలై 1



గ్రామపంచాయితీలో విధులు నిర్వహిస్తూ కూడా పది మంది కడుపు నింపాలనే సత్‌సంకల్పంతో నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన మంద మారయ్య జ్ఞాపకార్థంగా ఆయన భార్య ప్రమీల, కూతుళ్ళు రాజేశ్వరి, మహేశ్వరి, కొడుకు యాదగిరి భిక్షాటన చేసే వారికీ,నిరుపే దలకు,బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి 'మనం' స్వచ్ఛంద సంస్థ ద్వారా అన్నదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ మా నాన్న మా మధ్యనుండి దూరం అయినా మా మదిలో ఎల్లకాలం ఉంటాడు, నా తండ్రి నా చిన్న తనంలో చనిపోయాడు ,ఆ టైంలో ఎం చేయలేకపోయాను, ఈ రోజు మా నాన్న కోసం జరుపుతున్న ఈ కార్యక్రమంఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసాడు.సంస్థ వ్యవస్థాపకులు ధైద నాగరాజు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులైనప్పటికీ 100మంది ఆకలి తీర్చి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 11



కీ:శే కర్నాటి శంకర్ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొండల్ వాయి లో ప్రధానోపాధ్యాయులు దేవపాల అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించి గ్రామ యువకులకు పెద్దలకు విద్యార్థులకు నార్కెట్ పల్లి ఎస్ ఐ డి. క్రాంతి కుమార్ ఆదేశంతో గ్రామ పోలీసు ఆఫీసర్ ప్రియాంక , కె.శ్రీనివాస్ చారిలు మాట్లాడుతూ గ్రామ యువకులు గంజాయి డ్రగ్స్ వ్యతిరేకంగా పోరాడాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చింత సుధాకర్ , చింత విక్రమ్, పి ఎస్ హెచ్ఎం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, చినపాక సుధాకర్, చింత రాము, ఉదయ్ ,ముద్దం.శ్రీకాంత్,జె. నవీన్, సాత్విక్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జూలై 12:

మండల పరిధిలోని అల్వాలా లో శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి సందర్శించారు.. ఈ సందర్భంగా పాఠశాలలో పల్ రెడ్డి ఫౌండేషన్ వారు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్..(ఏ.ఐ.) పిల్లలకు నేర్పించే కంప్యూటర్లను.. 100 మంది విద్యార్థులకు ఉచిత బ్యాగులు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా పాఠశాల విద్యార్థులకు టీవీ ద్వారా పాఠ్యాంశాలను బోధించడానికి వజ్ర తేజ రైస్ ఇండస్ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి టీవీ ని పాఠశాలకు అందించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాలకు సంబంధించి అన్ని అంశాలను పరిశీలించి విద్యార్థినీ విద్యార్థులతో చాలా ఉత్సాహంగా మాట్లాడారు.స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు సక్రు నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్



రెడ్డి వైస్ చైర్మన్ చంద్ర శేఖర బల్ రెడ్డిఫౌండేషన్ చైర్మన్. రామ్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారి కే శ్రీనివాస్ మాజీ సర్పంచ్ వెంకీసు పాపి రెడ్డి గ్రామ పెద్దలు నాంపల్లి సైదులు పల్లి డి ఫౌండేషన్ డైరెక్టర్ నరసింహ రెడ్డి గ్రామ కార్యదర్శి సైదాఉపాధ్యాయులు తిరుమల రెడ్డి . ఎం కృష్ణమూర్తి. ఎస్ కే జానీ పాషా. పి రామాంజ రెడ్డి. జె వీరయ్య.. ఆర్ అశోక్ కుమార్. సిహెచ్ భవాని. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పుల్లమ్మ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

పెద్దవూర జూలై 11 ప్రభాతవార్త

విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 1.54 కోట్ల వ్యయం తో నిర్మాణం పూర్తి అయిన కస్తూర్బా గాంధీ నూతన ఇంటర్ భవనాన్ని ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు కుందూరు జయవీర్ రెడ్డి కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,మాజీ జెడ్పీవైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి సరస్వతి దేవికి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అనుకూలమైన వసతులు కల్పించామని,జూలై నెలలోనే ఇంటర్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థుల క్షేమం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ భవిష్యత్తులో మీరు ఏమి కావాలనుకుంటున్నారు అని అడగగా విద్యార్థులు వారి వారి లక్ష్యాన్ని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత నూతన పాఠశాల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి అయిందన్నారు. మాజీ మంత్రి జనారెడ్డి హయాంలో నియోజకవర్గం అన్నిరంగాలలో అభివృద్ధి సాధించిందని తెలిపారు.ఇంకా పాఠశాలలో డైనింగ్ హాల్,సమావేశ మందిరం ఏర్పాటుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

మునుపెన్నడు లేని విధంగా నేడు విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిందని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మండల విద్యాశాకాధికారి తరి రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్,ఎంపిడిఓ ఉమాదేవి,తహసీల్దార్ శ్రీనివాసులు,మాజీ జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి,మాజీ యం.పి.పి రామావత్ శంకర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గుంటక వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పబ్బు.యాదగిరి గౌడ్,హాలియ మార్కెట్ వైస్ చైర్మన్ శేఖర్ యాదవ్, హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మయ్య యాదవ్, బిల్డింగ్ కాంట్రాక్ట్ రమావత్ మునిలాల్, నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు,మండల మాజీ యూత్ అధ్యక్షులు కిలారి మురళి, మాజీ ఎంపిటిసి పులిమాల కృష్ణారావు, మాజీ సర్పంచ్‌ప్రభావతి సంజీవరెడ్డి, ఎస్ఓ జోష్న,ఎపిఓ గోపాల్ రెడ్డి,టీచర్లు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు.పాల్గొన్నారు.



# బీసీ గురుకులంలో డెంగ్యూ, మలేరియా పై అవగాహన

నాగార్జున సాగర్: ప్రభాతవార్త జూలై 11



:మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో డెంగ్యూ,మలేరియా నివారణ మాసోత్సవం లో భాగంగా శుక్రవారం విద్యార్థులకు డెంగ్యూ మలేరియా లాంటి జ్వరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ పాఠశాలలో జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. 20 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించగా సాధారణ జ్వరంగా నిర్ధారించి మందులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల వసతి గృహాల పరిసరాలను సందర్శించి పరిశీలించి అక్కడ సిబ్బందికి శానిటేషన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, నాగార్జునసాగర్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ సిబ్బంది లింగయ్య, గంగా బాయి, తిరుమల వారి, బీసీ గురుకుల పాఠశాల వైద్య సిబ్బంది నాగమణి,రజని తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయానికం టే ముందే అదనపు విద్యుత్ తయారీ చేపట్టాలి

మిర్యాలగూడ. జూలై 11 ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా దామర చర్ల మండలం లో నిర్మించిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో జనవరి నుండి విద్యుత్ ఏర్పడే డిమాండ్ దృష్టిలో ఉంచుకొని అనుకున్న సమయానికంటే ఒక నెల ముందుగానే 5వ యూనిట్ పనులు పూర్తి చేసి విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం థర్మల్ పవర్ స్టేషన్ ను రాష్ట్ర జెన్కో సీఎం డి డాక్టర్ ఎస్ హరీష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ ఉత్పత్తి యూనిట్ ను, పవర్ స్టేషన్ కు బొగ్గు సరఫరా చేసే మార్షలింగ్ యార్డును, కూలింగ్ టవర్లు,స్విచ్ యార్డ్ తదితర యూనిట్లను కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ యూనిట్లలో ప్రస్తుత పరిస్థితిని ఆయన తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రబీ సీజన్ తో పాటు వేసవి ప్రారంభమవుతున్నందున వై టి పి ఎస్ అధికారులు, బీహెచ్ఈఎల్ ఇంజనీరింగ్ అధికారులు విద్యుత్ డిమాండ్,ఉత్పత్తి పరిగణనలోకి తీసుకొని 2026 ఫిబ్రవరిలో కాకుండా జనవరి 2026 లోనే విద్యుత్ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. వై టి పి ఎస్ లో ముఖ్యమైన పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రత్యేకించి పర్యావరణ పనులకు ప్రాధాన్యత నివ్వాలని, టౌన్ షిప్ పనులు నిర్దేశించి సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సివిల్ పనులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడటంతో పాటు అభివృద్ధి చేసే విధంగా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. తక్కువ ధరకు బొగ్గును తీసుకునే విధంగా అధికారులు మార్గాలు అన్వేషించాలని, థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలో విరివిగా మొక్కలు నాటే అవసరం ఉందన్నారు. అనంతరం జె న్కో సీఎం డి డాక్టర్ ఎస్. హరీష్ మాట్లాడుతూ వై టి పి ఎస్ కి వచ్చే రోడ్లు, అంతర్గత రహదారులను



అభివృద్ధి చేయాలని, రోడ్లు భవనాల శాఖ ద్వారా నిర్మిస్తున్న రహదారి భూసేకరణను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, ప్రాజెక్టు ఆవరణలో ఉన్న స్క్రాప్ ను తొలగించాలని, అదే సమయంలో బిహెచ్ఇఎల్ అదన పు సిబ్బందిని నియమించి ఐదవ యూనిట్ నిర్దేశి సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రైల్వే పనులు చేపట్టాలని 2047 విజన్ పై దృష్టి సారిం చి ప్రత్యామ్నాయ బొగ్గు మెకానిజాన్ని రూపొందించాలని సూచించారు. బిహెచ్ఇఎల్ పవర్ డైరెక్టర్ జితేందర్ గుప్తా మాట్లాడుతూ బిహెచ్ఎల్ తరఫున ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలేపాటి, అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) జె. శ్రీనివాస్, వైటిపిఎస్ కో ల్ డైరెక్టర్ నాగయ్య, సివిల్ డైరెక్టర్ అజయ్, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, థర్మల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మయ్య, సివిల్ సీఈ శ్రీనివాసరావు, బీహెచ్ఈఎల్ సి ఈ సురేష్, ఈడి వినోద్ జాకబ్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ములేని రేవంత్ సర్కార్

ఆత్మకూరు(ఎం), జూలై 11 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాని ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీలను, అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేసి తప్పించుకోవద్దని అన్నారు. పార్టీల పరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రేవంత్‌రెడ్డి అనడం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. కులగణన పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. తూతూమంత్రంగా బీసీ కులగణన చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కె.హెచ్.ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, మాజీ ఎంపీటీసీ యాస కవిత, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, యువజన విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజు, చుంచు



నాగరాజు, సింగారం మాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, కొరటికల్ మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గుడ్డేటి శ్రీనివాస్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దుంప పరుశురాములు, సీనియర్ నాయకులు నాతి స్వామి గౌడ్, మహేందర్ రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, విద్యార్థి నాయకులు గడ్డం సతీష్, నాతి మల్లికార్జున్, యాట మల్లేష్, ఎర్ర నవీన్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు

భువనగిరి, జూలై 11 ప్రభాతవార్త

యువత, విద్యార్థులు, ప్రజలు గంజాయి బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మినీ మీటింగ్ హాల్‌లో జిల్లాలో గంజాయి నియంత్రణపై నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ అక్షాంష్ యాదవ్, అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్, ఎక్సైజ్, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్, వైద్య, విద్యా, అటవీ, ఆర్టీసి సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. గంజాయి మీద దృష్టి పెట్టి యువతను, విద్యార్థులను గంజాయి, ఇతర మత్తు పదార్థాల నుంచి కాపాడాలన్నారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు ఉన్న చోట నష్టాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గంజాయి చాలా ప్రమాదకరమైనదని, భవిష్యత్తును అందకారంలోకి తీసుకువెళ్తుందనే విషయాలను యువతకు తెలియజేయాలన్నారు. జిల్లాకు సరిహద్దు రాష్ట్రాల నుంచి గంజాయి పదార్థాలు రాకుండా అన్ని చెక్ పోస్టుల్లో గట్టి నిఘా పెంచి పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గంజాయి పంట సాగును గుర్తించాలన్నారు. రవాణా, అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టి మూలాలతో సహా గంజాయి రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికపనఉపడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్సైజ్ అధికారులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైతే భవిష్యత్తును నాశనం చేసే గంజాయిపై అవగాహన కార్యర్కమాలను నిర్వహించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా ఉంచామని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాను డ్రగ్స్ రమిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమాచారం అందించడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, చౌటుప్పల్ ఆర్డిఓలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజ, జిల్లా అధికారి మనో తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా శ్రీయాగం

మేళ్లచెరువు జూలై 11 ప్రభాతవార్త





స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటే శ్వర స్వామి ఆలయంలో శుక్ర వారం సందర్భంగా శ్రీయాగం, పూం ాహుతి, పంచామృత అభిషే కములు, సహస్రనామ అర్చన ఁలు, గుడిసేవలు కన్నుల పం డువగా జరిగాయి. స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ స మేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేక ములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,సుదర్శనం ప్రసాదాచార ్యులు,మోహన కృష్ణమాచార్యులు,స్వర్ణ యాజివెంకటఎ ారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,అధిక సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుంది

## జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అధికారి శ్రవణ్

మోతె జూలై11 ప్రభాతవార్త..



ఉద్యోగంలో అంకితభావంతో పనిచేస్తే తప్పక గుర్తింపు లభిస్తుందని జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అధికారి శ్రవణ్, మండల విద్యాధికారి గోపాలరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ మీటింగ్ లో మండలంలో 202526 విద్యా సంవత్స రంలో నూతన అడ్మిషన్లలో మొదటి స్థానంలో రావిపహాడ్ ప్రాథమిక పాఠశాల, రెండవ స్థానంలో తుమ్మలపల్లి ప్రాథమిక పాఠశాల నిలిచాయని వారిని అభినందించారు. రావిపహాడ్ ప్రాథమిక పాఠశాలలో 34, తుమ్మలపల్లి ప్రాథమిక పాఠశాలలో 28 నూతన అడ్మిషన్లు వచ్చాయని తెలియజేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు. మొదట్లో 32 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 66 కు చేరిందని, బడిబాటకార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి భరోసా కల్పించి విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు చేసామని ప్రధానోపాధ్యాయులు నాయక్ పరమేష్ తెలిపారు. గ్రామస్తులు మాపై నమ్మకంతో తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినందుకు వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి

చౌటుప్పల్, జూలై 11 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల సిపిఐ 7వ మహాసభలను స్థానిక ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 13న నిర్వహించడం జరుగుతుందని, మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పేద ప్రజల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను నిర్వహించిందన్నారు. ఇదే లక్ష్యంతో నిర్వహించే మహాసభలకు సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, నాయకులు గాలయ్య, కురుమిద్దె శ్రీనివాస్‌లు హాజరౌతున్నారని ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

# అధిక జనాభా నిర్మూలించాలంటే కుటుంబనియంత్రణ పాటించాలి

## మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్




హుజూర్‌నగర్ రూరల్,జులై 11,ప్రభాతవార్త:

అధిక జనాభా తో కుటుంభంలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని హుజూర్‌నగర్ మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ అన్నారు.ప్రపంచజనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది లింగగిరి గ్రామంలో జనాభానియంత్రణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ జనాభా వృద్ధివలన ఆర్థిక అసమానతలు,నిరుద్యోగంపెరిగి ఆహార కొరత ఏర్పడతాయన్నారు.కుటుంబ నియంత్రణ అనేది జనాభా నియంత్రణ మాత్రమే కాదని మహిళల ఆరోగ్యంతో పాటు దంపతుల జీవితాల్లో సంతోషంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా,ఆరోగ్యంగా గడపడానికి అవసరమైన స్వేచ్ఛఇస్తుందని చెప్పారు.కుటుంబ సభ్యుల సంఖ్య నియంత్రణ లో ఉండటంవల్ల కుటుంబ ఆదాయంపై ఒత్తిడి తగ్గుతుందనీ చెప్పారు.తక్కువ మంది పిల్లలు ఉంటే వారు ఆరోగ్యంగా పెరగ గలిగే పరిస్థితి ఉంటుందన్నారు.అందుకు కుటుంబ నియంత్రణ పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్లు నూర్జహాన్ బేగం, నర్సింగ్ ఆఫీసర్ రత్నమేరీ, సూపర్వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ ,ల్యాబ్ టెక్నీషియన్ రమేష్,ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో బీరు సీసాతో వ్యక్తిపై దాడి

గరిడేపల్లి, జూలై 11 ప్రభాతవార్త :


మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులు ఘర్షణ పడి ఒక వ్యక్తి మరో వ్యక్తి పై బీరు సీసాతో దాడి చేసిన ఘటన గురువారం రాత్రి మండలం లోని పొనుగొడు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పొనుగోడు గ్రామంలో గురువారం రాత్రి అదే గ్రామానికి చెందిన షేక్ ఫకీరా, శ్రీపాద సాయి చరణ్ కొంతమందితో కలిసి మద్యం సేవిస్తూ ఉండగా మద్యం మత్తులో ఇద్దరికి వివాదం తలెత్తింది. ఇదే సమయంలో పక్కనే ఉన్న ఫకీరా అన్న కొడుకు షేక్ అజీజ్ పాషా తన బాబాయిని ఎందుకు దూషిస్తున్నావని అడగగా వెంటనే సాయి చరణ్ తన చేతిలోనే బీరు బాటిల్ ను పగలగొట్టి అజీజ్ పాషా పై దాడి చేయగా అజయ్ పాషాకు చాతిపై గాయాలయ్యాయి గమనించిన స్నేహితులు అతని వెంటనే హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు

## ఎమ్మెల్యే కృషితో డబుల్ బెడ్రూం ఇళ్ళకు మౌలిక వసతులు పూర్తి



తల్లాడ, జులై 11, ప్రభాతవార్త

ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని రేజర్ల, యాతాలకుంట, పినపాక గ్రామాల్లో నిర్మాణం పూర్తి కానీ డబుల్ బెడ్రూం



ఇళ్ళను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి కృషితో ప్రత్యేక శ్రద్ధతో మౌలిక వసతులు రోడ్లు, కరెంట్, డ్రైనేజి, మంచినీటి సదుపాయాలు అన్ని పూర్తి చేశారు. గతంలో గ్రామ సభల ద్వారా లబ్దిదారులను ఎంపిక జరిగిన సందర్భంగా ఆ లబ్దిదారులకు ఇల్లు నెంబర్ వారీగా ఆయా లబ్దిదారులకు కేటాయించాలని ఎమ్మెల్యే కలెక్టర్‌కు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర గౌడ్, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా, తల్లాడ ఆర్ఐ భాస్కరరావు, స్థానిక నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఈ ఆండాళ్ అమ్మవారి తిరువీధి ఉత్సవం



యాదగిరిగుట్ట, జులై 11 ప్రభాత వార్త

యాదగిరిగుట్ట శ్రీ స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవ కార్యక్రమం నిర్వహించారు. పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా



అలంకరించి ఆలయ తిరు వీధిలో ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అనంతరం అద్దాల మండపంలో అమ్మవారిని అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.

## ఖమ్మం సభకు భారీగా తరలిరండి

తల్లాడ, జులై 11, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు, వితంతువులకు, వృద్దులకు పింఛన్లు పెంచుతామని చెప్పి ఇచ్చిన హామీను వెంటనే నెరవేర్చాలని గొల్లమందల ముత్తారావు డిమాండ్ చేశారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు ఎక్కిరాల నాగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం మండల కేంద్రమైన తల్లాడలో ఏర్పాటు చేసిన ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముత్తారావు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 13న మందా కృష్ణ మాదిగ హాజరయ్యే ఖమ్మం సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ తల్లాడ మండల ఇంఛార్జి కోట బలరాం మాది, ఎంఆర్‌పిఎస్ కల్లూరు మండల ఇంఛార్జి దారెల్లి వెంకటేశ్వర్లు మాదిగ, విహెచ్‌పిఎస్ తల్లాడ మండల ఇంఛార్జి యన్నం సీతమ్మ, కోఇంఛార్జి మోదుగు కృష్ణ, ఎంఆర్‌పిఎస్ తల్లాడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్కిరాల నాగరాజు మాదిగ, పూర్ణకంటి వెంకటేశ్వర్లు మాదిగ, రమేష్ మాదిగ పాల్గొన్నారు.

## విద్యార్థులకు అతిధి భోజనం

రాజాపేట జూలై 11 ప్రభాత వా:ర్త

మండలంలోని సోమారం గ్రామంలోని అంగన్వాడీ విద్యార్థులకు, పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అతిధి భోజనం చేయించారు. మేడిది సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో మేడిది వెంకటేశ్వర రావు జన్మదినం పురస్కరించుకొని మహమ్మద్ అంకుశా వలి దంపతులు, బొమ్మకంటి గోపీ డాన్, వరంగల్ జిల్లా వాసి అనులాలిస పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బగారాన్నంకోడి కూరతో కూడిన అతిధి భోజనము,అరటి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, చిరుకానుకలు అందించారు.. కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు.

## లిఫ్ట్ హడక్ కమిటీ చైర్మెన్‌గా యుగంధర్ రెడ్డి



మునగాల జులై 11 ప్రభాతవార్త

మునగాల మండల కేంద్రంలోని ఎల్33 లిఫ్ట్ హడాక్ కమిటీ చైర్మన్ గా ఉప్పుల .యుగంధర్ రెడ్డిని రైతులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణకు తన వంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు. రైతుల సమిష్టి నిర్ణయం ప్రకారం నిర్వహణలో లోపాలు రాకుండా చూడనున్నట్లు తెలిపారు. లిఫ్టులపై ఉన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులతో చర్చించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు దేవినేని. సీతారామయ్య, కుందూరు. అప్పారావు , తూముల. వీరస్వామి, వీరభద్రరావు, శాకుమూడి. అప్పారావు, సిరికొండ నాగేశ్వరరావు, కాసర్ల. రామాంజనేయులు, సాంబశివరావు, దేవినేని. మోహన్ రావు , నరసింహారావు పాల్గొన్నారు.

## బేతవోలులో ఇందిరా మహిళా శక్తి సంబరాలు



చిలుకూరు జూలై 11 ప్రభాతవార్త

మ్తండలంలోని బేతవోలు గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా శుక్రవారం కళాజాత బృందాలతో మహిళలకు ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాల గురించి మహిళలు సంఘంలో చేరడం వలన పొందే లాభాలు ఇన్సూరెన్స్ ద్వారా లోన్స్ బీమా మరియు ప్రమాద బీమా సౌకర్యాలను మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్తు మహిళలకు ఉచిత బస్సు సంఘాలకు గోదాం సు మొబైల్ ఫిష్ మార్కెటింగ్ శ్రీనిధి ద్వారా డైరీ యూనిట్స్ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం వంటి ఇతర అన్ని పథకాలపై అవేర్నెస్ కల్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఏపిఎం నరసయ్య గౌడ్. సిసి స్వరూప. ఓబీలు పద్మ. వసంతరావు పుష్ప సమ భావన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. జులై 11ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ృ చెంచులక్ష్మి ృ సమేత శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ృనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిట్యాల మార్కెట్‌లోకి 11 గ్రామాలు చేరిక.. రైతుల కల సాకారం

## – మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వినోద మోహన్ రెడ్డి



**చిట్యాల రూరల్, జూలై 11, ప్రభాతవార్త:** చౌటుప్పల్ మార్కెట్ పరిధిలో ఉండి పరిపాలనా, వాణిజ్య పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదు ర్కొంటున్న 11 గ్రామాలను చిట్యాల వ్యవసాయ మార్కెట్ పరిధిలోకి చేర్చడం ద్వారా రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల సాకారమైందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇకపై రైతులు స్థానికంగా తమ పంటలు విక్ర యించుకునే అవకాశాన్ని పొందనున్నారని తెలిపారు. శుక్రవారం చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహలతో కలిసి మాట్లా డారు. మండలంలోని పెద్దకాపర్తి, ఆరె గూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ, వెలిమినేడు, బొంగోని చెర్వు, పిట్టంపల్లి, పేరేపల్లి, గుండ్రాంపల్లి, సుంకెనపల్లి, ఏపూర్ వంటి గ్రామాలు గతంలో చౌటుప్పల్ మార్కెట్ పరిధిలో ఉండేవని, రైతుల డిమాండ్ మేరకు ఈ గ్రామాలను చిట్యాల మార్కెట్ పరిధిలోకి చేర్చడంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని వివరించారు. ఈ అంశాన్ని తమ పాలకవర్గ ప్రమాణస్వీకారం రోజునే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. వారి సహకారంతో ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తి చేసిందని తెలిపారు. ఇకపై రైతులకు స్థానికంగా మార్కెట్ సదుపాయాలు అందుబాటులోకి వచ్చేందుకు అవకాశం కలిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంలకు రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

### బీసీలకు న్యాయం చేస్తూ కాంగ్రెస్ సాహసోపేత నిర్ణయం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం చరిత్రలో మైలురాయిగా నిలిచిందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతంగా తీసుకున్న ఈ నిర్ణయం బీసీల ఆత్మగౌరవాన్ని మరింత ముందుకు నడి పిస్తుందన్నారు. మార్కెట్ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చినమల్లయ్యలు మాట్లాడుతూ ఎన్నో పార్టీలు ఎన్నికల సమయంలో బీసీలకు హామీలు ఇచ్చినా, నెరవేర్చినది మాత్రం కాంగ్రెస్ పార్టీయేనన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బీసీలకు న్యాయం చేసిందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర క్యాబినెట్ ఆమోదంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అంశమని పేర్కొన్నారు. బీసీలకు మరింత న్యాయం జరగాలన్నదే తమ ఆకాంక్ష అని, ప్రజల అభివృద్ధి పట్ల కట్టుబడి ఉన్న ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో ముందుందని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలకు బీసీ వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, మేడి శ్రీను, వీరాస్వామి, కాటం సత్తయ్య, దామనూరి పృథ్వీ, మునుగోటి భాగ్యలక్ష్మి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రషర్ మిల్లును తొలగించండి సార్లు

## చీకటి గూడెం రామచంద్ర నగర్ కాలనీవాసులు

**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 11** కేతేపల్లి మండలం చీకటి గూడెం గ్రామానికి చెందిన రామచంద్రపురం కాలనీ వాసుల ఆవేదన,క్రషర్ మిల్లు నుండి వెలుబడుతున్న దుమ్ము, ధూళి,శబ్దంతో భయపడుతున్న రామచంద్ర నగర్ కాలనీవాసులు,క్రషర్ మిల్లును తొలగించండి, రామచంద్ర నగర్ రైతులు బాధితులు చింతం భద్రయ్య, చింత ఉపేంద్ర చింతం రాజు, చంద్రకళ, మమత, గ్రామ ప్రజలమైన మాకు ఎన్హెచ్65 రహదారి పక్కన చింతం రామ సుశీల వ్యవసాయ భూముల్లో సదరు రెండు ఎకరాల విస్తీర్ణంలో కొద్ది నెలల క్రితం ఒక కంకర మిల్లును నెలకొల్పి అందులో కంకర సిమెంట్ మిక్సింగ్ చేస్తూ రవాణా కొనసాగిస్తున్నారు, నిత్యం పొలాల్లో దుమ్ము పడి పంటను నాశనం చేస్తున్నారు మా యొక్క నివాసములపై దుమ్ము ధూళి శబ్దంతో కాలుష్యంతో నాకు మా కాలనీ పిల్లలకు ఆరోగ్యం పై చెలగాటం ఆడుతున్నారు, క్రషర్ మిల్లు నుండి, వచ్చే దుమ్ము కలలో పడి నల్లటి కంటి





సమస్యలు ఎదురవుతున్నాయి,రాత్రిపూట భయంకరమైన శబ్దాలకు పిల్లలు పెద్దలు వృద్ధులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు,అందులో దుమ్ముతో ఆరుబయట బట్టలు ఆరవేయడానికి ఇబ్బందులకు గురి అవుతున్నాము, నిత్యం శబ్దంతో మాకు పంట పొలాలకు నష్టం కలిగిస్తున్న క్రషర్ మిల్లు యాజమాన్యంపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాకు పంట పొలాలకు మా ఆరోగ్యాలకు నష్టపరిహారం చెల్లించే విధంగా సహకరించాలని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జూనియర్ కళాశాలలో టిబి పై అవగాహన

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

టిబి ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, ప్రతి పౌరుడు బాధ్యతగా క్షయ వ్యాధి నియంత్రణలో పాల్గొన్నప్పుడే ములుగు జిల్లాలో క్షయ వ్యాధిని అంతమొందించవచ్చని తెలిపారు. క్షయ వ్యాధి అంటువ్యాధని , ఇతరులకు గాలి ద్వారా తుంపర్ల ద్వారా తొందరగా వ్యాపిస్తుందని, ఎవరికైతే వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుందో వారికి ఈ వ్యాధి వ్యాపిస్తుందని కళాశాల విద్యార్థులకు తెలిపారు. పోషకాహారము,శరీరక శ్రమ చేయువారికి అధిక నిరోధక శక్తి ఉంటుందని అందుకే కళాశాల విద్యార్థులైన మీరు మంచి పోషకాహారాన్ని శారీరక శ్రమను తావించి ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. క్షయ వ్యాధితో బాధపడుతున్న వారు దగ్గినప్పుడు చేతి రుమాళ్లను అడ్డంగా పెట్టుకోవాలని, క్షయ వ్యాధి నివారణకు మంచి మందులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, ఈ మందులను క్రమం తప్పకుండా వాడినట్లయితే వ్యాధిని నివారించవచ్చునని తెలిపారు. తంబాకు, మద్యపానము, మాల్ న్యూట్రిషన్, 60 సంవత్సరాలు పైబడిన వారు, ఇంతకుముందు టీబి వచ్చి తగ్గిన వారు, హెచ్ఐవి వ్యాధితో బాధపడుతున్న వారికి టీబి వచ్చే అవకాశం ఉన్నందున అటువంటి వారిని తేమడ పరీక్షలు చేసుకునేందుకు ప్రోత్స హించాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో తల్లి ఆరోగ్యం, పోషకాహారం జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీకాంత్, రాయినిగూడెం వైద్య అధికారి డాక్టర్ నాగ అనేశ్, కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత ,డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, డిపియం సాంబయ్య, ఎస్ఓ స్వరూప రాణి, టీవీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సమ్మయ్య, రాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళ అక్షరాస్యత సాధించాలి

## ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎ.విజయకృష్ణ



**చిట్యాల రూరల్, జూలై 11, ప్రభాతవార్త:** వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి మహిళ చదవడం, రాయడం నేర్చుకుని అక్షరాస్యత సాధించాలని ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎ. విజయకృష్ణ పేర్కొన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మహిళా సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మహిళలకు ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో వయోజన విద్యపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యత అభివృద్ధికి బీజం వేసే పథమని, ప్రతి ఒక్క మహిళ కనీసం తన పేరు రాయడం, చదవడం నేర్చుకుంటేనే చదువుపై ఆసక్తి పెరుగుతుందని అన్నారు. చదువుతో గౌరవం పెరుగుతుందని, చదువుకొని మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు చేసి కుటుంబాన్ని పోషించే స్థితికి రావచ్చన్నారు. చదువును మధ్యలో మానేసిన మహిళలు, పురుషులు కూడా దూర విద్య ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసుకోవచ్చని వివరించారు. పది మందికి ఒక వాలంటీర్ ను నియమించి బ్యాచ్ లుగా రూపొందించి వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు చెప్పారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని ఉదహరిస్తూ ప్రతి మహిళ చదువుపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కన్సల్టెంట్ ఎస్ఎం బాషా, డిప్యూటీ డైరెక్టర్ (వయోజన విద్య) మమత, మండల ఏపీఎం కె. పద్మ, సీసీ నిజాత, వీవోఏలు సత్యనారాయణ, అనురాధ, సంఘ బంధం అధ్యక్షురాలు మమతతో పాటు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# బీసీ గురుకులంలో డెంగ్యూ, మలేరియా పై అవగాహన

*నాగార్జున సాగర్: ప్రభాతవార్త జూలై 11 :*



మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో డెంగ్యూ,మలేరియా నివారణ మాసోత్సవం లో భాగంగా శుక్రవారం విద్యార్థులకు డెంగ్యూ మలేరియా లాంటి జ్వరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ పాఠశాలలో జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. 20 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించగా సాధారణ జ్వరంగా నిర్ధారించి మందులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల వసతి గృహాల పరిసరాలను సందర్శించి పరిశీలించి అక్కడ సిబ్బందికి శానిటేషన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, నాగార్జునసాగర్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ సిబ్బంది లింగయ్య, గంగా బాయి, తిరుమల చారి, బీసీ గురుకుల పాఠశాల వైద్య సిబ్బంది నాగమణి,రజని తదితరులు పాల్గొన్నారు.

## గీత, లిటిల్ ఐలాండ్ పాఠశాలల్లో బోనాల వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం లిటిల్ ఐలాండ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ కణాచిగా నిలుస్తుందని అన్నారు విద్యార్థులు సాంప్రదాయబద్ధంగా దుస్తులను ధరించి బోనాలను ఎత్తుకొని పురవీధుల గుండా వెళ్లి అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో రవికుమార్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .